RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com | సంపుటి : 01 సంచిక : 194 | మంగళవారం, జులై 21, 2026, | పేజీలు - 06 | వెల : 3/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

### క్యూర్ పరిధిలో వారికోసం

# కొత్త పథకం..

**హైదరాబాద్, జులై 20:** హైదరాబాద్ లోని సొంతిల్లు లేని నిరుపేదలకు శుభవార్త. హైదరాబాద్ క్యూర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో పేద, దిగువ మధ్యతరగతి ప్రజల కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం నేడు లాంఛనంగా ప్రారంభం అయ్యింది. సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. తన సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, అజారుద్దీన్‌లతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్హులైన అల్పాదాయ వర్గాలకు ఈ ఇళ్ల నిర్మాణం ద్వారా ఊరటఈ సందర్భంగా పథకానికి సంబంధించిన దరఖాస్తు విధానం, అర్హతలు, మార్గదర్శకాలతో కూడిన ప్రత్యేక బ్రోచర్‌ను మంత్రులు విడుదల చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించి ఉన్న ఈ ప్రాంతంలోని అర్హులైన



అల్పాదాయ వర్గాల ప్రజలకు ఈ ఇళ్ల నిర్మాణం ద్వారా ఊరట లభించనుంది. క్యూర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం ద్వారా నిరుపేదలైన వారికి గూడు అందించను

న్నారు. నిరుపేదలకు అండగా ఉండటం కోసమే ఇందిరమ్మ ఇళ్ళ పథకం ప్రాజెక్ట్ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉండటం కోసమే ఈ ప్రాజెక్ట్ ను చేపట్టిందని అన్నారు. ఈ పథకంలో భాగంగా మొదటి విడతలో సొంత స్థలం ఉన్న వారికి 4. 5 లక్షల ఇళ్ళను మంజూరు చేశామని, ఇవి ఆగస్ట్ నాటికి 2లక్షలకు పైగా పూర్తి కానున్నాయని ఆయన పేర్కొ న్నారు. రెండో విడతలో 2.5 లక్షల ఇళ్ళను ఇవ్వను న్నామ న్నారు .పేదల ఆత్మగౌరవం కోసం ఇళ్ళ నిర్మాణం: మంత్రి పొంగులేటిఅసలే స్థలం లేని నిరుపేదలకు క్యూర్ ప్రాంతంలో ఇల్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి వెల్లడిం చా రు. పేదలను దృష్టిలో పెట్టుకుని అన్నారు.

### ఎల్‌నినో ప్రభావం తెలంగాణపైనే ఎక్కువ..

## జిల్లాకో ప్రత్యేకాధికారి..

**- మంత్రి ఉత్తమ్ కీలక సూచనలు**



**హైదరాబాద్, జులై 20:** తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండడంతో రైతులు వరి సాగు చేయవద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు తక్కు వగా ఉన్నందున తక్కువ నీరు అవసర మయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో వర్షా భావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. మరోవైపు.. ప్రభుత్వం జిల్లాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షి ంచనుంది.తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్ అయింది. వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు దూరంగా ఉండి తక్కువ నీరు అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలని సూచిస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రాష్ట్రంలోని రైతులకు కీలక సూచనలు చేశారు. రైతులంతా వరి సాగు చేస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరికలు చేశారు. నల్గొండ కలెక్టరేట్‌లో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల అధికా రులతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, నిర్వహించారు.

### దేవాదాయ శాఖలో పూర్తిస్థాయి

## డిజిటలీకరణే లక్ష్యం

**: కొండా సురేఖ**



**హైదరాబాద్, జులై 20:** దేవాదాయ శాఖ పరిధిలోని పరిపాలనను పూర్తిస్థాయిలో డిజిటలీకరణే ప్రభుత్వ లక్ష్యమని ఆ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ ధార్మిక సంస్థలు, దేవాలయాల చట్టం - 2025 డ్రాఫ్ట్‌పై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. దేవా దాయ శాఖలో డిజిటల్ సంస్కరణలకు దిశానిర్దేశం చేశారు. గా×మీ వ్యవస్థకు మరిన్ని మెరుగులు దిద్దాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. భక్తులకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. గా×మీపై అధికారుల ప్రజెంటేషన్‌కు మంత్రి కీలక సూచనలు చేశారు.క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు డ్రాఫ్ట్ సమీక్షించారు.

### పామాయిల్ ధర పెంపునకు

## మా ప్రభుత్వం కృషి చేస్తోంది

**: భట్టి విక్రమార్క**

**ఖమ్మం జిల్లా, జులై 20 :** పామాయిల్ ధర పెంపునకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని పేర్కొన్నారు. ఈ రోజు(సోమవారం) ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందని.. వివిధ కారణాలతో సీఎం రాలేకపోయారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి తన శుభాకాంక్షలు తెలిపారని అన్నారు.అంజనాపురంలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించిన గోద్రెజ్ సంస్థకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి విశేషంగా కృషిచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అభినందనలు చెప్పారు. ఖమ్మం జిల్లా రైతన్నలు అన్ని రకాల పంటలు సాగు చేస్తారని వెల్లడించారు. తాను ఎన్నో రకాల పంటలు సాగు చేశానని ఏ పంటకు చెప్పారని అన్నారు.

### రూ.10వేలు చెల్లించి ఇందిరమ్మ

# ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలి

**హైదరాబాద్, జులై 20 :** క్యూర్ పరిధిలో ఫ్లాట్ల కోసం రేపటి నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ఫ్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. లబ్ధిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. స్థలంతో పాటు రూ.5లక్షల సబ్సిడీ అందజేస్తామని పేర్కొన్నారు. ఈరోజు



(సోమవారం) ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వాట్సాప్ దరఖాస్తులు, ఇళ్ల బ్రోచర్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు.రూ.5లక్షల సహాయం అందజేస్తాం.. వారికి స్థలం ఇవ్వడంతో పాటు రూ.5లక్షల సహాయం అందజేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. పదేళ్ల వరకు ఇళ్లు అమ్ముకునే అవకాశం లేదని చెప్పుకొచ్చారు. జఖ=జులో మొదటి దశలో 16నియోజకవర్గాల్లో ఇస్తున్నామని.. త్వరలోనే మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆయా పార్టీలు, రాజకీయాలకు సంబంధం లేకుండా ఇళ్లను కేటాయిస్తామనిపేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అవుతున్నాయని ఇప్పటికే రెండు విడతల్లో ఏడు లక్షల ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సొంత స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ వెల్లడించారు.

### దేశ చరిత్రలో యువతను వ్యతిరేకించే ప్రధాని మోదీయే..

## ప్రధానిపై రాహుల్ గాంధీ ధ్వజం



**ఢిల్లీ :** దేశ చరిత్రలోనే యువతను వ్యతిరేకించే ప్రధాని నరేంద్ర మోదీ అని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. నీట్ పేపర్ లీకేజీ విషయంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను రాజీనామా చేయించాలని రాహుల్ డిమాండ్ చేశారు. సోమవారం సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ర్యాలీ సందర్భంగా సీజేపీ కార్యకర్తలు, యువతపై పోలీసులు లాఠీచార్జి చేశారు. టియర్ గ్యాస్ ప్రయోగించారు.ఈ ఘటనలో పలువురు గాయపడిన నేపథ్యంలో రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. దేశ చరిత్రలోనే యువతను అత్యధికంగా వ్యతిరేకించే ప్రధాని నరేంద్ర మోదీ. విద్యాశాఖ మంత్రిగా విఫలమైన ధర్మేంద్ర ప్రధాన్‌ను కనీసం రాజీనామా చేయాలని కూడా మోదీ అడగటం లేదు. 152 పేపర్ లీకేజీలతో 7.5 కోట్ల మంది బాధితులయ్యారు. కానీ, ఇప్పటివరకు ఒక్కరిపై కూడా చర్యలు తీసుకుని, శిక్షించలేదు. శిక్ష ఎవరికి పడింది..? పరీక్షల కోసం శ్రమించే యువతకు. ఈ పిల్లలు విద్యావ్యవస్థపై ప్రశ్నిస్తే.. వారిపై బలగాలతో దాడి చేస్తున్నారు. పేపర్ లీక్ చేసిన క్రిమినల్స్ స్వేచ్ఛగా తిరుగుతున్నారు. వాటిని ప్రశ్నిస్తున్న విద్యార్థులు మాత్రం లాఠీ దెబ్బలు తింటున్నారు. ప్రభుత్వం యువతకు నష్టం కలిగించడమే కాకుండా వారి మీద పడిపోతోంది అంటూ రాహుల్ స్పందించారు.మరోవైపు ఇదే అంశంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ కూడా స్పందించారు.

## వారి రాక కోసం ఎదురుచూస్తున్నాం

### : ఇరాన్ విదేశాంగ ప్రతినిధి



**అమెరికా:** ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. ఇరాన్‌పై దాడుల్ని మరింత తీవ్రం చేస్తామని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ ఘాటుగా స్పందిం చింది. ఇరాన్ చమురు నిల్వలకు కీలక ప్రాం తమైన ఖార్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు అమెరికా చేసే ఏ సాహసానికైనా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. ఆ దేశ సైన్యం ఎలాంటి భూతల దండయాత్ర చేసినా.. స్వాగతం పలికేందుకు తాము నిమిషాలు లెక్కిస్తున్నామని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బఘేయి హెచ్చరించారు. 'ఇరాన్‌పై దాడి చేస్తే అమెరికా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవాలి. ఆ ప్రాంతవాసులు వారి రాక కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు' అని ఆయన అన్నారు. ఇరాన్ తీరానికి 55 కి.మీ. దూరంలో బుషెహర్ ప్రావిన్స్‌లో ఉన్న ఖార్గ్.. ఇరాన్ చమురు పరిశ్రమకు అత్యంత ప్రధానమైంది. ఆ దేశ చమురు ఎగుమతుల్లో సుమారు 90 శాతం ఈ ద్వీపమే నిర్వహిస్తోంది.కాగా.. అమెరికాతో కుదిరిన మధ్యంతర ఒప్పందంపై ఇరాన్ వైఖరిని బఘేయి పునరుద్ఘాటించారు. దానిపై పూర్తి స్పష్టత ఉందని, అందులోని 14 నిబంధనలపై ఎలాంటి చెప్పుకొచ్చారు.

# ఏపీ ప్రభుత్వం స్పందించాలి..

### ఇది రిక్వెస్ట్ కాదు, అల్టిమేటం: వైఎస్ షర్మిల

**అమరావతి:** రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉందంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అప్పుల భారం మోయలేక రైతులు ఉరికొయ్యలకు వేలాడుతుంటే.. రాష్ట్ర ఎంపీలు మాత్రం పార్లమెంట్ సమావేశాల్లో ఈ సమస్యలపై గళమెత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రైతుల పక్షాన వైఎస్ షర్మిల ప్రభుత్వం ముందు కొన్ని డిమాండ్లు ఉంచారు. రాష్ట్ర రైతాంగం సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించాలని లేదంటే వాకౌట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు బహిరంగ



లేఖ రాశారు.రాష్ట్రంలో రైతాంగం పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల .. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర రైతాంగం ఆవేదన ప్రత్యక్షంగా చూసి, అత్యంత ఆవేదనతో ఈ లేఖ రాస్తున్నట్లు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్న షర్మిల.. అలాంటి రైతు కన్నీళ్లు పెడుతుంటే, కూటమి పాలనలో రైతాంగానికి ఆపన్నహస్తం అందించే వ్యవస్థే కనుమరుగైందని ఆరోపించారు. టమాటా రైతు నుంచి మామిడి రైతు వరకు.. పొగాకు రైతు నుంచి ఆక్వా రైతు వరకు.. ఆంధ్రప్రదేశ్ రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. ఓవైపు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు దళారీ వ్యవస్థ రాజ్యమేలుతోందని విమర్శించారు. ఇలాంటి పరిస్థితులలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రైతును నిరాశపరుస్తున్నాయన్న షర్మిల.. మండిపడ్డారు.

## పరిగి ఆర్టీసీ డిపో యూనియన్ గౌరవ
# అధ్యక్షుడిగా రాకంచర్ల పెంటయ్య

**పరిగి జులై 21 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** పరిగి ఆర్టీసీ డిపో కార్మిక యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా సామాజిక కార్యకర్త, 'మేము సైతం' సంస్థ వ్యవస్థాపకులు రాకంచర్ల పెంటయ్య ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు యూనియన్ నాయకులు, సభ్యులు ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాకంచర్ల పెంటయ్య మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఆర్టీసీ డిపో యూనియన్ నాయకులకు, కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీ కార్మికులు రాత్రింబవళ్లు



ప్రజలకు సేవలు అందిస్తున్నారని, వారి సమస్యల పరిష్కారానికి, హక్కుల రక్షణకు తన వంతుగా ఎల్లప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు. డిపో స్థాయిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 'మేము సైతం' సంస్థ ద్వారా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల తరహాలోనే, ఆర్టీసీ సిబ్బంది సంక్షేమానికి కూడా ప్రత్యేకంగా కృషి చేస్తానని పెంటయ్య తెలిపారు.

# పరిగిలో ఘోర రోడ్డు ప్రమాదం ఓ వ్యక్తి దుర్మరణం

**పరిగి, జులై 21 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గోవిందాపూర్ తండా గేటు వద్ద సంభవించిన ఈ దుర్ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి మండలం రంగాపూర్ తండాకు చెందిన రాజు వ్యక్తిగత పనిమీద పరిగి వైపు వస్తుండగా, గోవిందాపూర్ తండా గేటు సమీపంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం అతడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన రాజు ఘటన స్థలంలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న పరిగి పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసు




కుని, పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాం. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు సిసిటివి పుటేజీలను పరిశీలిస్తున్నాం. నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# కోర్టును లెక్కచేయరు..
# చట్టమంటే భయం లేదు..

- **మహిళా రైతుపై పక్కపోలం వారి దౌర్జన్యం..**
- **పొలానికి వెళ్లే దారిని పునరుద్ధరించాలి..**
- **మా ప్రాణాలకు రక్షణ కల్పించండి..**
- **బాధితురాలు గొల్ల అంతమ్మ, కలెక్టర్ కు ఫిర్యాదు**

**వికారాబాద్, జూలై 21( తెలంగాణ దైలి న్యూస్ ) :** సివిల్ కోర్టులో కేసు నడుస్తుండగానే, తమ వ్యవసాయ భూమిలోని చెట్లను నరకాలని బెదిరిస్తూ, పొలానికి దారి లేకుండా గుంతలు తవ్వి ప్రాణభయానికి గురిచేస్తున్న పక్క పొలం వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితురాలు గొల్ల అంతమ్మ సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితురాలు మీడియాతో మాట్లాడుతూ.. తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వికారాబాద్ మండలం, పుల్మద్ది గ్రామంలోని సర్వే నంబర్ 327లో గొల్ల అంతమ్మకు, ఆమె కుమారునికి కలిపి 1 ఎకరా 06 గుంటల





వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిపై వారికి సంపూర్ణ హక్కులు, స్వాధీనం ఉన్నాయి. ఈ భూమిలో వారి కుటుంబ జీవనోపాధికి ఆధారమైన ఒక పెద్ద మామిడి చెట్టు, చింత చెట్టు ఉన్నాయి. పక్క పొలం వ్యక్తులైన గొల్ల రాంచంద్రయ్య, గొల్ల వెంకటయ్య, గొల్ల శ్రీశైలం సరిహద్దు కొలతల విషయంలో కోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం ఈ వివాదంపై సివిల్ కోర్టులో ఓఎస్ నెం. 36/2022 అనే కేసు విచారణలో ఉంది. కేసు కోర్టు పెండింగ్‌లో ఉన్నప్పటికీ చట్టాన్ని లెక్కచేయకుండా గొల్ల రాంచంద్రయ్య, గొల్ల వెంకటయ్య, గొల్ల శ్రీశైలం నిత్యం మహిళ అని కూడా చూడకుండా అంతమ్మపై, ఆమె కుమారుడిపై తీవ్రస్థాయిలో దౌర్జన్యానికి దిగుతూ అభ్యంతరకర పదజాలంతో తిడుతు న్నారని ఆరోపించారు. కేసు కోర్టు పెండింగ్‌లో ఉన్నప్పటికీ చట్టాన్ని లెక్కచే యకుండా గొల్ల రాంచంద్రయ్య, గొల్ల వెంకటయ్య, గొల్ల శ్రీశైలం నిత్యం మహిళ అని కూడా చూడకుండా అంతమ్మపై, ఆమె కుమారుడిపై తీవ్రస్థాయిలో దౌర్జన్యానికి దిగుతూ అభ్యంతరకర పదజాలంతో తిడుతున్నారని ఆరో పించారు. పొలానికి వెళ్లే దారి లేకుండా అక్రమంగా గుంతలు తవ్వి తీవ్ర అవరోధాలు సృష్టిస్తున్నారని, భూమిలోని చెట్లను బలవంతంగా నరికివేస్తా మని బెదిరిస్తున్నారని ఆరోపించింది. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి చట్టాన్ని, కోర్టును గౌరవించకుండా మాపై దౌర్జన్యానికి దిగుతున్న వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. మా భూమిలోని చెట్లకు, మా కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించి, పొలానికి వెళ్లే దారిని పునరుద్ధ రించేలని బాధితురాలు గొల్ల అంతమ్మ వేడుకుంది.

# స్వచ్ఛంద సంస్థల సేవలు
## అభినందనీయం మున్సిపల్ చైర్‌పర్సన్




**- పేద విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం - ఎంఈఓ**

**పరిగి, జూలై 21 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత కొనియాడారు. సోమవారం పరిగి మున్సిపల్ కిష్టమ్మ గుడి తండా ప్రైమరీ స్కూల్ లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 'అంకిత' స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు స్థానిక ఎంఈఓ అంజయ్య, సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్‌లతో కలిసి కిట్స్ (బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. అంకిత సంస్థ ఆధ్వ ర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన కిట్స్ అందించడం ఎంతో సంతోషకరమన్నారు. నాణ్యమైన బ్యాగులు, మ్యాట్లు, చెప్పులను విద్యార్థులు సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**- పేద విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం - ఎంఈఓ**

అనంతరం ఎంఈఓ అంజయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం పౌష్టికాహార భోజనంతో పాటు ఉచితంగా దుస్తులు, షూలు, పుస్తకాలు మరియు నోట్‌బుక్స్ అందిస్తోంది. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, కాంగ్రెస్ నాయకులు కుడుముల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ పవర్, పాఠశాల చైర్మన్ వీరమని, హెచ్ఎమ్ గోపాల్, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు బాలయ్య, బీఆర్ఎస్ నాయకులు సేవియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మోసాల వెంచర్‌కు
# గ్రామపంచాయతీ బ్రేక్..

- **సన్‌రైజ్ వెంచర్'లో ప్లాట్ల విక్రయాలు, తక్షణమే బంద్**
- **చట్టబద్ధమైన హక్కులకే గండి.. ఆక్రమణల పర్వం..**
- **సర్వే పూర్తయ్యే వరకు ఊరుకునేది లేదు..**
- **అధికారుల తీరుపై పాలకవర్గం ఆగ్రహం**

**కొత్తూరు, జూలై 21 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** సర్వే పూర్తయ్యే వరకు 'సన్‌రైజ్ వెంచర్'లో అమ్మకాలు, కొనుగోళ్లు ఎలాంటి అభివృద్ధి పనులు నిర్వహించకూడదు. గ్రామపంచాయతీ నోటీసులు జారీ చేసింది. రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమాలు, అధికారుల నిర్లక్ష్య వైఖరిపై కొత్తూరు మండలం కోడిచెర్ల తండా గ్రామపంచాయతీ తిరుగుబాటు పట్టింది. కొత్తూరు మండల పరిధిలోని సన్‌రైజ్ వెంచర్‌లో జరుగుతున్న అనేక అవకతవకలకు చెక్ పెడుతూ గ్రామపంచాయతీ పాలకవర్గం అత్యంత కీలకమైన, సంచలనా త్మక నిర్ణయం తీసుకుంది. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న వెంచర్ యాజమాన్యానికి, పట్టించుకోని అధికారులకు కోడిచెర్ల తండా గ్రామపంచా యతీ బాడీ గట్టి హెచ్చరికలు జారీ చేసింది.

**- చట్టబద్ధమైన హక్కులకే గండి.. ఆక్రమణల పర్వం..**

కోడిచెర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలో వెలిసిన సన్‌రైజ్







వెంచర్‌లో నిబంధనలకు విరుద్ధంగా అనేక కార్యకలాపాలు సాగుతున్నాయని పాలకవర్గం తీవ్ర ఆరోపణలు చేసింది. నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీకి చట్టబద్ధంగా దక్కాల్సిన 10 శాతం భూమిని వెంచర్ యాజమాన్యం ఇప్పటికీ అప్పగించలేదు. గ్రామపంచాయతీకి చెందిన సుమారు 1 ఎకరం 1 గుంట ప్రభుత్వ భూమిని సర్వే చేసి పంచాయతీకి అప్పగించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. గ్రామానికి చెందిన క్రీడా ప్రాంగణం ఆక్రమణలకు గురవుతున్నా, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంపై పంచాయతీ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- అధికారుల కళ్లు మూసుకుపోయాయా..**

పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా, ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోయిందని పంచాయతీ సభ్యులు వాపోయారు. వెంచర్‌లో బహిరంగంగా జరుగుతున్న అక్రమాలు అధికారుల కంటికి కనిపించడం లేదా? ప్రజల ఆర్తనాదాలు, ఫిర్యాదులు మీ చెవులకు వినిపించడం లేదా..

**- సర్వే పూర్తయ్యే వరకు ఊరుకునేది లేదు..**

బాధ్యతాయుతమైన అధికారులు తక్షణమే స్పందించి సర్వే నిర్వహించాలని, ప్రభుత్వ ఆస్తులను, పంచాయతీ హక్కులను కాపాడాలని పాలకవర్గం డిమాండ్ చేసింది. ఈ షరతులు పూర్తిగా నెరవేరే వరకు సన్‌రైజ్ వెంచర్‌లో ఎలాంటి వ్యాపార లావాదేవీలు సాగనిచ్చేది లేదని కోడిచెర్ల తండా గ్రామ పంచాయతీ స్పష్టం చేసింది. సన్‌రైజ్ వెంచర్‌లో ఎలాంటి ప్లాట్ల విక్రయాలు, కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లు లేదా ఇతర కార్యకలాపాలు జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శాంతి నాయక్, ఉపసర్పంచ్ స్వప్న నాయక్, వార్డు సభ్యులు బిచ్య నాయక్, సంతోష్ నాయక్, వినోద్ నాయక్, లలిత నాయక్, శాంతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ప్రమాదంలో యువకుడి మృతి




- **బాధిత కుటుంబానికి ?3.59 లక్షల ఆర్థిక సాయం**
- **బాధితులకు ధైర్యం చెప్పిన'డి నోవా సీడ్స్' యాజమాన్యం,**

**నవాబ్ పేట్, జూలై 21 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన కంపెనీ యజమాన్యం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం గంగ్యాడ గ్రామానికి చెందిన శివకృష్ణ అనే యువకుడు ఇటీవల (10వ తేదీన) జరిగిన బైక్ ప్రమాదంలో అకాల మరణం చెందడం తీరని లోటని డి నోవా సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. కంపెనీలో పనిచేస్తున్న శివకృష్ణ మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు కంపెనీ యాజమాన్యం మరియు తోటి ఉద్యోగులు ముందుకు వచ్చారు. మృతుడి కుటుం బానికి కంపెనీ తరపున రూ. 2,50 ,000/- పరిహారంగా అందించారు. దీనితో పాటు తోటి సిబ్బంది తమ ఉదారతను చాటుకుంటూ సేకరించిన రూ. 1,09,000/- డొనేషన్ మొత్తాన్ని కలిపి, మొత్తం రూ. 3,59,000 రూ,ల ఆర్థిక సాయాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

అనంతరం యాజమాన్యం మాట్లాడుతూ.. శివకృష్ణ అత్యంత ప్రతిభా వంతుడు, క్రమశిక్షణ కలిగిన ఉద్యోగి. ఆయన అకాల మరణం మా కంపెనీకి, ఆయన కుటుంబానికి తీరని లోటు. ఈ కష్ట సమయంలో శివకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాం. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి కంపెనీ అండగా ఉంటుందని మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో కంపెనీ ఎమ్.డి. రమణారెడ్డి, ఆర్.ఎమ్. రమేష్‌రెడ్డి, ఎస్.ఓ. అశోక్, కంపెనీ డిస్ట్రిబ్యూటర్ ముకుంద్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే యూనియన్ సభ్యులు రవీందర్‌రెడ్డి, యాదవరెడ్డి, బాలప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, నవాజ్‌రెడ్డి, అనంతరెడ్డి, గోపీ తదితరులు పాల్గొన్నారు.

# లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా..

- **సోనాం వాంగ్‌చుక్‌ను అక్రమంగా బంధించడం దుర్మార్గం**
- **నీట్ కుంభకోణంపై సిబిఐ విచారణ జరపాలి..**
- **సిపిఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిరసన**

**పరిగి, జూలై 21 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ కుంభకోణంపై మరియు పర్యావరణ వేత్త సోనాం వాంగ్‌చుక్ అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా సిపిఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసనను ఉద్దేశించి సిపిఎం వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, బుస్స చంద్రయ్య గారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ..రేయింబవళ్లు కష్టపడి చదివే పేద, నడు మంతర కుటుంబాల విద్యార్థుల భవిష్యత్తును నీట్ పేపర్ లీకేజీతో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అంధకారంలోకి నెట్టేసింది. విద్యా వ్యవస్థ విశ్వసనీయ తను మోదీ ప్రభుత్వం బజార్లో పెట్టింది. ప్రశ్నాపత్రాలను విక్రయించిన పెద్ద తిమింగలాలను కాపాడుతూ, చిన్న చిన్న అధికారులతో నాటకాలాడుతు న్నారు. ఈ దగాకోరు కుంభకోణంపై తక్షణమే పారదర్శకమైన, సమగ్రమైన విచారణ జరిపి, అసలు కుట్రదారులను గుర్తించి జైలుకు పంపాలి. లీకేజీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు విద్యార్థుల వైపు నిలబడి సిపిఎం పోరాడుతుంద న్నారు.




**- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్రం**

లడఖ్ హక్కుల కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం శాంతియుతంగా పోరాడుతున్న ప్రముఖ కార్యకర్త సోనాం వాంగ్‌చుక్‌ను బలవంతంగా అదుపులోకి తీసుకోవడం పక్కా నిరంకుశత్వం. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కేంద్ర ప్రభుత్వం గొంతు నొక్కుతోంది. ఆసుపత్రిలో కూడా దీక్ష కొనసాగిస్తున్న ఆయన డిమాండ్లను తక్షణమే అంగీకరించాలి. ఢిల్లీలో సిటిజన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్, విద్యార్థి సంఘాలు చేపట్టిన నిరసనలకు, అలాగే జూలై 20న పిలుపునిచ్చిన 'మార్చ్ టు పార్లమెంట్' కార్యక్రమానికి సిపిఎం పరిపూర్ణ సంఘీభావం ప్రకటిస్తోంది. దేశ విద్యా వ్యవస్థలో పారద ర్శకత, జవాబుదారీతనం వచ్చేవరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి హబీబు, లాలయ్య, మాణిక్యం, రాంచెంద్రయ్య, పెంటయ్య, బాలరాజ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్‌లో మిన్నంటిన నిరసనలు

- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి..
- ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాల, డిమాండ్..



**వికారాబాద్, జూలై 21 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** అక్రమాలకు నిలయంగా మారిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను వెంటనే రద్దు చేయాలి. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వికారాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ఎస్.ఎఫ్.ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..అక్రమాలకు నిలయంగా మారిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను వెంటనే రద్దు చేయాలి. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నారు. కేంద్రీకృత పరీక్షల విధానం వల్ల దేశంలో ఎక్కడ చిన్న తప్పు జరిగినా లక్షలాది మంది విద్యార్థులు నష్టపోతున్నారు. కాబట్టి మెడికల్ సీట్ల భర్తీకి సంబంధించి ఎంట్రన్స్ ఎగ్జామ్స్ నిర్వహించుకునే హక్కును రాష్ట్ర ప్రభుత్వాలకే తిరిగి ఇవ్వాలన్నారు. సంవత్సరాల తరబడి మానసిక ఒత్తిడిని తట్టుకుంటూ, లక్షల రూపాయలు ఖర్చు చేసి చదువుకున్న 32 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభుత్వం నాశనం చేసింది. నీట్ పేపర్ లీకేజీ వల్ల 20 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, ఇవి కేంద్ర ప్రభుత్వం చేసిన హత్యలేనని నాయకులు మండిపడ్డారు. విద్యావేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా చేపట్టిన నిరాహార దీక్షను అప్రజాస్వామికంగా భగ్నం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. న్యాయమైన డిమాండ్ల కోసం పార్లమెంట్ మార్చ్ చేపట్టిన విద్యార్థులు, నిరసనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం అన్యాయమని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ రెడ్డి, ఐద్వ జిల్లా కార్యదర్శి అనసూయ, నవీన్,లాలయ్య, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత 13వ స్థానానికి పడిపోయిన తెలంగాణ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్




రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక నీతి ఆయోగ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఫ్రెండ్లీనెస్ ఇండెక్స్ ర్యాంకింగ్-2026లో తెలంగాణ 13వ స్థానానికి పడిపోయిందని బీఆర్ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కేటీఆర్ ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు దేశంలోనే తెలంగాణ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తొమ్మిదిన్నరేళ్లలో ఏ రోజు కూడా 3వ స్థానం నుంచి కిందికి దిగలేదు. ఏనాడు కూడా 1, 2, 3వ స్థానాల్లో ఉండేదన్నారు. మన ప్లాన్‌ను, మన పాలసీని ఆంధ్రప్రదేశ్ ఎట్లాకాపీ కొట్టిందంటే ఆఖరి మనం రాసినవన్నీ కూడా ఆ రోజు కాపీ కొట్టేసింది. మనకు అంత బ్రహ్మాండమైన పాలసీ, ప్లాన్ ఉందన్నారు ఎమ్మెల్యే సంజయ్. అంత బ్రహ్మాండంగా నడిపించిన రాష్ట్రాన్ని ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత 13వ స్థానంలో నిలిచింది. దీని వల్ల వ్యాపారస్థులంతా పారిపోతున్నారు. కొత్తగా వ్యాపారేమీ రావడం లేదు. కొత్త ఇండస్ట్రీస్ ఏం రావు. నీతి ఆయోగ్ మొన్న కూడా మళ్లీ టీఎస్ ఐపాస్ అంత బ్రహ్మాండమైన సిస్టమ్ ఎక్కడా లేదని మళ్లీ పొగిడింది. టీఎస్ ఐపాస్ ఉన్నా కూడా మనం 13వ స్థానంలో ఉన్నామంటే ఒక్కసారి ఆలోచించాలన్నారు. దేశంలోని వ్యాపారవేత్తలే కాదు.. ఆ రోజు ప్రపంచంలోని అందరు వ్యాపారవేత్తలు కూడా ఇంత బ్రహ్మాండమైన సింగిల్ విండో క్లియరెన్స్ పాలసీని మేమెక్కడా చూడలేదు. 15 రోజుల్లో మీకు అనుమతి వచ్చే పాలసీని మేమెక్కడా చూడలేదని అందరూ ప్రశంసించారు. 2026లో కూడా ఆనాడు కేటీఆర్, కేసీఆర్ చేసిన పాలసీల గురించి నీతి ఆయోగ్ మాట్లాడుతుందంటే మనవి ఎంత బ్రహ్మాండమైన పాలసీలో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. ఆ తొమ్మిదిన్నర సంవత్సరాల్లో ఏ రోజుకూడా తెలంగాణ మూడవ స్థానం నుండి కిందికి దిగలేదన్నారు. కేటీఆర్ ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు తెచ్చిన టీఎస్-ఐపాస్ పాలసీ బ్రహ్మాండమైన పాలసీ అని ఇప్పటికీ నీతి ఆయోగ్ పొగుడుతుంది. అలాంటి పాలసీని పెట్టుకొని కూడా మనం 13వ స్థానానికి పడిపోయామంటే రేవంత్ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు.

## నారాయణపేట జిల్లా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్యను పెంచాలి మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**నారాయణపేట :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలోప్రస్తుతం కేవలం 50 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉండటం జిల్లా విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే , బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణలోని ఇతర ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 150 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా, నారాయణపేట మెడికల్ కళాశాలలో మాత్రం 50 సీట్లకే పరిమితం చేశారని ఆరోపించారు. దీంతో జిల్లాకు చెందిన పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నారాయణపేట జిల్లా వెనుకబడిన ప్రాంతం కావడంతో ఇక్కడి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మేడ్చల్ రోడ్ల దుస్థితిపై బీఆర్ఎస్ వినూత్న నిరసన




**మేడ్చల్:** మేడ్చల్‌లో రోడ్ల పరిస్థితిపై బీఆర్ఎస్ వినూత్నంగా నిరసన తెలిపింది. వరినాట్లు వేసి ఆందోళన వెల్లడించింది. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. ఏ వీధి చూసినా గుంతల పడి ధ్వంసమైన రోడ్లు, చినుకుపడితే కుంటలుగా మారుతాఉన్నియని ఆరోపించారు. నడవటం కూడా కష్టంగా ఉన్న ఈ వీధుల్లో వాహనదారుల పరిస్థితి చాలా ఘోరంగా ఉందని తెలిపారు. హౌజింగ్ బోర్డు కాలనీ, కేఎస్ఆర్ వెంచర్, కిందిబస్తీ, బాలాజీనగర్, ఉమానగర్‌లలో ఎక్కడా చూసినా ధ్వంసమైన రోడ్లే కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాన్‌హోళ్లు తెరుచుకుని ప్రమాదాలకు నిలయంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి మురికి నీళ్లు పొంగి పొర్లుతూ దుర్గంధం వెదలజల్లుతున్నాయని ప్రభుత్వంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేడ్చల్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, మున్సిపాలిటీ కార్పొరేషన్‌లో విలీనం తర్వాత మరింత అధ్వానంగామారిందని విమర్శించారు. అధికారులు రోడ్లు, డ్రైనేజీ, నీరు, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. స్థానికులు, నాయకులు ప్రజా ఇబ్బందులపై పలుమార్లు అధికారులను దృష్టికి తీసుకెళ్లినా సమస్యలను పరిష్కరించడం లేదని వెల్లడించారు. దీంతో మేడ్చల్‌లో నెలకొన్న ఈ అధ్వాన పరిస్థితి, అధికారుల పట్టింపులేని వైఖరిపై బీఆర్ఎస్ నేత బాసురాది భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. జాతీయ రహదారి నుంచిగ్రంథాలయానికి వెళ్లే రోడ్డులో హౌజింగ్ బోర్డు కాలనీ వద్ద నీటి గుంతగా మారిన రోడ్డుపై పలువురు స్థానిక మహిళలతో కలిసి వరినాట్లు వేశారు. కాంగ్రెస్ పాలన తీరుకు నిరసనగా 'వద్దురా నాయనా..

కాంగ్రెస్ పాలన, దొంగల రాజ్యం, గద్దె దిగాలి కాంగ్రెస్ ప్రభుత్వం' అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దయానంద్ యాదవ్, నవీన్ రెడ్డి, విష్ణు చారి, నడికొప్పు నాగరాజ్, సందీప్ గౌడ్, శంకర్, పద్మ పాల్గొన్నారు.

# ఎలక్షన్స్ ఎప్పుడొచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయకేటీఆర్



ఎలక్షన్స్ ఎప్పుడు వచ్చినా బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడగొట్టడమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలు పునిచ్చారు. కేటీఆర్ సమక్షంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన మోరీల్ శ్రీనివాస్ రావు, పలువురు నాయకులు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లా డుతూ. గతంలో బాన్సువాడలో గులాబీ జెండాను ఎగురవేశాం. పెద్దాయన పోచారంను గెలిపిస్తే పోయి పోయి మునిగిపోయే పడవ కాంగ్రెస్ పార్టీలో చేరిండని ఎద్దేవా చేశారు. ఆయన కాంగ్రెస్‌లో చేరి కుడిదిలో పడ్డ ఎలుకలా గిలగిలా కొట్టుకుంటున్నడు.

**ఈ వయసులో ఇంత అవస్థ అవరమా?**

కక్కలేక మింగలేక ఇబ్బంది పడుతున్నాడు. నిన్న మొన్నటి వరకు స్పీకర్‌గా చేసిన ఆ పెద్ద మనిషికి తాను ఏ పార్టీలో ఉన్నానో కూడా చెప్పుకోలేని పరిస్థితులో ఉన్నాడు. ఈ వయసులో ఇంత అవస్థ అవరమా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన నిధులతో అభివృద్ధి పనులు చేయించుకొని ప్రాణం ఉన్నంత వంకు బీఆర్ఎస్‌లోనే ఉంటానని చెప్పారు. పోచారం దేవుని మీద ఒట్టేసి మాట తప్పిండు. రేవంత్ రెడ్డి ఒక్కడే దేవుడి మీద ఒట్టేసి మోసం చేస్తడు అనుకున్నాం. కానీ, పోచారం కూడా మోసం చేశాడన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాదు ఓ చిచోరాగాడు, ఎప్పుడు ఏం మాట్లాడుతాడో తెలియదు. ఖర్మగాలి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిండని ఆవేదన వ్యక్తం చేశారు.

**మూటలు మోసుడే రేవంత్‌కు సరిపోతుంది**

ఢిల్లీకీ మూటలు మోసుడే రేవంత్‌కు సరిపోతుందన్నారు. దోచుకున్నది రాహుల్‌కు అప్పజెప్పాలి తిరిగి రావాలి. ఆయనకు అది తప్ప మరేం తెలువదన్నారు. రెండున్నరేండ్లలో ఆయన చేసింది ఏమీ లేదన్నారు. మైక్ దొరికితే చాలు కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. ఎక్కడికి వెళ్తే అక్కడి దేవుళ్ల మీద ఒట్టేసి రుణమాఫీ చేస్తానని మోసం చేశాడన్నారు. రేవంత్ మాటలు కోటలు దాటినయ్ మాటలు గడప దాటలేదన్నారు. కానీ, కేసీఆర్ పాలనలో రైతులు సల్ల కదలకుండా పనులు అయ్యేవన్నారు. ఎరువులు, విత్తనాలు, యూరియా అన్నీ అందుబాటులో ఉండేవని గుర్తు చేశారు. ఆటోకు ఒక్క ఫోన్ చేస్తే నాడు యూరియా పొలం కాడికి వచ్చేంది.కాంగ్రెస్ పాలనలో యాప్‌లో తీసుకొచ్చి రైతులను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. కరెంట్ సరిగా లేదు. కనీసం ధాన్యం నింపేందుకు సంచులు కూడా లేవని ఢిల్లీకి మాత్రం నగదు సంచులు మోస్తున్నాడని ఎద్దేవా చేశారు. కల్లబొల్లి మాటలు చెప్పి కాంగ్రెస్ మళ్లీ గెలువాలని చూస్తున్నది. రుణమాఫీ చేయని ఆ పార్టీకి ఓట్లతో బుద్ధి చెప్పాలన్నారు.

మళ్లీ బాన్సువాడలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని ఎవరు అధైర్య పడొద్దన్నారు. అదను చూసి కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలని పిలునిచ్చారు.

# ఆ బాలిక జీవితాంతం వీల్ చైర్ మీద ఎలా బతుకుతుంది హరీశ్ రావు

**ఖమ్మం :**లో బాలిక మీద అఘాయిత్యం జరిగితే ఆరోజు కూడా బీఆర్ఎస్ పార్టీ స్పందించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం రాలేదని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సోమవారం బాన్సువాడ మాతా శిశు దవాఖానలో చికిత్స వికటించి, నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాలింతలను హరీశ్‌రావు పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఖమ్మం ఘటనలో మేము రాగానే సీతక్క, తుమ్మల వచ్చి హడావిడి చేశారు.బాధిత బాలిక కూడా ఇంకా దవాఖానలో ఉండటంతో తనని కూడా పరామర్శించామన్నారు. ఆ అమ్మాయి పరిస్థితి బాగా లేదు.. తాను ఇంక నిలబడటం కష్టమే అని డాక్టర్లు చెబుతున్నారు. 8వ తరగతి చదువుతున్న బాలిక జీవితాంతం వీల్ చైర్ మీద ఎలా బతకాలి ఆ అమ్మాయికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, వారి కుటుంబాన్ని ప్రభు ఆదుకోవాలని డిమాండ్ చేశారలో బాలిక మీద అఘాయిత్యం జరిగితే ఆరోజు కూడా




బీఆర్ఎస్ పార్టీ స్పందించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం రాలేదని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సోమవారం బాన్సువాడ మాతా శిశు దవాఖానలో చికిత్స వికటించి, నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాలింతలను హరీశ్‌రావు పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఖమ్మం ఘటనలో మేము రాగానే సీతక్క, తుమ్మల వచ్చి హడావిడి చేశారు.బాధిత బాలిక కూడా ఇంకా దవాఖానలో ఉండటంతో తనని కూడా పరామర్శించామన్నారు. ఆ అమ్మాయి పరిస్థితి బాగా లేదు.. తాను ఇంక నిలబడటం కష్టమే అని డాక్టర్లు చెబుతున్నారు.

# దుబాయ్‌లో ఘనంగా శ్రీ మహంకాళి అమ్మవారి బోనాలు



తెలంగాణ సంస్కృతి ,సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల మహోత్స వాన్ని ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాస్ అల్ ఖైమా -మత్రి ఫార్మ్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు యూఏఈలోని దుబాయ్, అబుదాబి,షార్జా, అజ్మాన్, ఉమ్ అల్ ఖువైన్, రాస్ అల్ ఖైమా, ఫుజైరా తదితర ఎమిరేట్స్ నుంచి సుమారు 400 మంది తెలంగాణ ప్రవాసులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. మహంకాళీ అమ్మవారిని సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ఒగ్గుడోలు మోతలు, పోతురాజుల విన్యాసాలు, జానపద వాయిద్యాలతో ఎడారి నేల తెలంగాణ పల్లె వాతావరణాన్ని ఆవిష్కరించిందివేడుకలకు మైత్రి గ్రూప్ వ్యవస్థాపకులు కొత్త జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేస్తున్న ఈటీసీఏ సభ్యులను అభినందిచారు. ఈడీసీఏ వ్యవస్థాపక అధ్యక్షుడు కిరణ్‌కుమార్ పీచర, అధ్యక్షుడు జగదీష్ రావు మాట్లాడుతూ యూఏఈలో నివసిస్తున్న తెలంగాణ ప్రవాసులకు , ముఖ్యంగా విదేశాల్లో జన్మించిన భావితరాలకు తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలను పండుగల గొప్పతనాన్ని పరిచయం చేయడమే ఈటీసీఏ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చివరగా తెలంగాణ వంటకాలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్య క్షులు శ్రీనివాస్ ఎలిగేటి, ప్రధాన కార్యదర్శి రాణికొట్ల, సంయుక్త కార్యదర్శి శేఖర్ గౌడ్ గుండనేని, కోశాధికారి తిరుమల్ రావు బీరెల్లి, మాజీ అధ్యక్షుడు రాధారపు సత్యం, సీనియర్ సభ్యులు వేంకటేశ్వర్ రావు, ఎస్పీ కస్తూరి, సురేష్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వినోద్ ఆచా రి, రఘు ఎలిగేటి, రాము కందుకూరి, సామ శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ పోలంపల్లి, కిరణ్ చెట్టిగారి, సారిక పీచర, మమత కస్తూరి, అన్నపూర్ణ, మౌనిక గౌడ్, మధు కుమార్, వనజ గోగుల, రనీషా, విపుల, స్వప్న, దీపిక, తదితరులు పాల్గొన్నారు .

# యాదగిరిగుట్టలో నేటి నుంచి నాలుగు రోజులపాటు వరుణ యాగం



**యాదాద్రిభువనగిరి :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో సోమవారం నుండి నాలుగురోజుల పాటు వర్ష పాశుపత వరు ణ యాగాన్నినిర్వహించనున్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను అధిగమించి, సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈ యాగాన్ని తలపెట్టారు.

ఈ యాగంలో పాల్గొనే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# ఏపీలో పెరుగుతున్న కరోనా కేసులు

## తాజాగా బాపట్ల జిల్లాలో నమోదు

**అమరావతి :** ఏపీలో కరోనా కేసులు పెరుగుతుండడం ప్రజలను కలవరపాటుకు గురి చేస్తుంది. గత జూన్ 26 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 18 కొవిడ్ కేసులు ( నమోదయ్యాయి. బాపట్లజిల్లాకు చెందిన ఒక వ్యక్తికి కరోనా పాజిటివ్ గా నిర్ధారణ కావ డంతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసు పత్రికి తరలించారు. జీజీహెచ్ సూపరింటె ండెంట్ డాక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఆసు పత్రిలో కరోనా కేసుల నిర్వహణకు అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేసి నట్లు స్పష్టం చేశారు. కరోనా సోకిన రోగు లను ఐసోలేషన్‌లో ఉంచి చికిత్స అంది ంచడానికి ప్రత్యేక కోవిడ్ వార్డును, రోగులను పరీక్షించడానికి ప్రత్యేకంగా కోవిడ్ అవుట్ పేషెంట్ విభాగాన్ని ప్రారంభించారు. కరోనా కేసులకు సంబంధించి ఒమిక్రాన్ ఆర్ఎఫ్.5 వేరియంట్‌ను గుర్తించినట్లు అధికారులు తెలి పారు. ప్రస్తుతం ఈ ఆర్ఎఫ్.5 కేసులు ఎక్కు




వగా సింగపూర్, ఆగ్నేయాసియా దేశాల్లో నమోదవుతున్నాయని వివరించారు. ఇటీవల ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, కాని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వేరియంట్ లక్షణాల్లో.. ముఖ్యంగా గొంతు నొప్పి, దగ్గు, జ్వరం, తలనొప్పి, ముక్కు కారం దం లేదా మూసుకుపోవడం, అలసట, ఒంటి నొప్పులు ఉంటాయంటున్నారు.

# స్వచ్ఛాంధ్ర కోసం వాణిజ్య స్వచ్ఛంధ సంస్థలను

## భాగస్వామ్యం చేయాలి పట్టాభిరామ్



**అమరావతి:** స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనకు అన్ని వర్గాల భాగస్వామ్యం అవసరమని ఆ కార్పొ రేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్య క్రమాల్లో ఛాంబర్ ఆఫ్ కామర్స్, హోటల్స్ అసోసియేషన్ల భాగస్వామ్యం పెంచాలని అన్నారు. స్వచ్ఛ రక్షణ కార్యక్రమాల్లో వాణిజ్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలని అధికారులను ఆయన ఆదేశి ంచారు. ఏజెన్సీలు వారం రోజుల్లో యాక్షన్ ప్లాన్ సమర్పించాలని సూచించారు. ఆగస్టు చివరి నాటికి అవగాహన, శిక్షణ కార్య క్రమా లు పూర్తి చేయాలని అధికారులకు ఆయన తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛా ంధ్రపై ప్రజా అవగాహన కల్పించాలని అన్నా రు. ఉపాధ్యా యులకు నిర్వహించే ఐఈసీ కార్యక్రమాల్లో తాను పాల్గొంటానని చెప్పారు. 53 పట్టణ స్థానిక సంస్థల్లో కార్యక్రమాలు చేపడుతు న్నట్లు వివరించారు. 3.38 లక్షల మందికి స్వచ్ఛత, వ్యర్థాల నిర్వహణపై వాష్ సంస్థ అవగాహన కల్పించిందని పేర్కొన్నారు. 432 సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా 29, 339 మందికి శిక్షణ ఇచ్చినట్లు గణాం కాల తో సహా వివరించారు. ప్రజాప్రతినిధులు, పారి శుద్ధ్య కార్మికులు, ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ ఫ్రీ మున్సిపల్ కార్యాలయాల సంఖ్య 20కి చేరిందని అన్నా రు. మార్కెట్లు, రైల్వేస్టేషన్లలో స్వచ్ఛ రక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. 70 యూఎల్‌బీల్లో 28,229 మందికి శిక్షణ అందించినట్లుఉన్నతాధికారులువెల్లడి ంచారు.

### హెల్తీ వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా

## ముందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్

**తిరుపతి/అమరావతి:** విద్యా రంగంలో విప్ల వాత్మక మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకా రం చుట్టిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈరోజు(సోమవారం) తిరుపతిలో జరిగిన షైనింగ్ స్టార్స్ 2026 కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో విద్యా వ్యవస్థను దేశంలోనే అగ్రస్థానంలో నిలబె ట్టేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభు త్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిం చామన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ల ద్వారా ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్యా సామ గ్రిని అందిస్తున్నామని చెప్పారు. మధ్యాహ్న భోజనంలో పోషకాహారాన్ని పెంచి విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో నిలిచిపోయిన ఇంట ర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథ కాన్ని పునరుద్ధరించామన్నారు. సూపర్ సిక్స్ హామీలో భాగంగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని చెప్పారు. 'హెల్తీ- వెల్తీ- హ్యాపీ ఆంధ్రప్రదేశ్' లక్ష్యంగా ప్రభుత్వం పనిచ స్తోందని వెల్లడించారు. ఈ నెల 24న జరిగే పేరెంట్-టీచర్ సమావేశాలను తల్లిదండ్రులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నేడు విద్యార్థులపై పెట్టుబడి పెడితేనే రేపటి అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.
ప్రతిభను ప్రోత్సహించడమే 'షైనింగ్ స్టార్స్- 20 26' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మం త్రి స్పష్టం చేశారు. విద్య ద్వారా తిరుపతి జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకా ంక్షించారు. సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# బాధితుడు కోర్టును ఆశ్రయించడంతో

## తమ్మినేని స్కాం వెలుగులోకి ఎంపీ కలిశెట్టి



**అమరావతి, జులై 20:** వైసీపీ నేత, ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుం బంపై విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు మండిపడ్డారు. సోమవారం అమ రావతిలో ఆయన మాట్లాడుతూ.. నకిలీ మర ణ ధ్రువీకరణ పత్రాలతో తమ్మినేని కుటుంబ సభ్యులు రూ.4 కోట్ల భూమి కబ్జా చేశారని ఆరోపించారు. బతికున్న వ్యక్తిని కాగితాల్లో మృతుడిగా చూపించారని ఆయన టీడీపీ ఎంపీ వివరించారు. శ్రీకాకుళం దావు లపేరంలో 922 గజాల భూమి లక్ష్యంగా ఈ కుట్ర జరిగిందని వెల్లడించారు. నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ సృష్టించి ఈ రిజిస్ట్రేషన్ చేశారని ఎంపి కలిశెట్టి పేర్కొన్నారు. తమ్మి నేని సీతారాం కుమారుడి పేరిట 2023లో ఈ భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు. నకిలీ ఆధార్ కార్డులు, క్రిమినల్ ముఠాల సహకారంతో ఈ దందా జరిగిందని వివరి ంచారు. రిజిస్ట్రేషన్‌కు తమ్మినేని సీతారాం కాలేజీ సిబ్బందిని సాక్షులుగా ఉపయో గించారని ఈ సందర్భంగా ఆయన ఆరో పించారు. బాధితుడు కోర్టును ఆశ్రయి ంచడంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చిందని విజయ నగరం ఎంపీ అన్నారు. విచారణ తప్పిం చుకునేందుకు హైకోర్టు నుంచి స్టే తీసుకొచ్చే ప్రయత్నం చేశారంటూ తమ్మినేని సీతారా ంతోపాటు ఆయన కుటు ంబ సభ్యులపై ఎంపీ కలిశెట్టి నిప్పులు చెరి గారు. స్పీకర్ హోదాను తమ్మినేని సీతారాం కళంకితం చేశారని కలిశెట్టి విమర్శిం చారు. అసెంబ్లీలో ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేశారంటూ తమ్మినేనిపై ఆయన మండ పడ్డారు.
తమ్మినేని విద్యార్హ తలపై తప్పుడు ధ్రువీకరణ పత్రాల ఆరోపణలు ఉన్నాయని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. తమ్మినేని కుటుంబ అక్రమాలపై సమగ్ర విచారణ జరి పిస్తామని ఆయన స్పష్టం చేశారు. బాధి తులకు న్యాయం చేసి దోషులపై ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవా లని ప్రభు త్వానికి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు

# ఏపీలో పలు జిల్లాలకు

## రైయిన్ అలర్ట్




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో రేపు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విప త్తు నిర్వహణ సంస్థ తెలిపింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తా ప్రాంతాలపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో వాతావరణంలో మార్పులు చోటు చేసుకోనున్నట్లు వెల్లడించింది. కోస్తాంధ్రలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. మేఘావృత వాతావరణంతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్య ం, అల్లూరి సీతారామరాజు, పోలవరం ప్రాం తం, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలి పారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కూడా అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలో అత్యధికంగా 66.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. అలాగే పెంజెరువులో 42.5 మిల్లీమీటర్లు, సోమలింగపాలెంలో 40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికా రులు వెల్లడించారు. వర్షాలు, పిడుగులు, ఈదురుగాలుల నేపథ్యంలో ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.
పిడుగులు పడే సమయంలో చెట్ల కింద నిలబడవద్దని, అలాగే భారీ హోర్డి ంగులు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. అలాగే సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉన్న ందున చిన్న పడవలతో వేటకు వెళ్లొద్దని మత్స్య కారులకు అధికారులు సూచించారు. పరిస ్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అధికార యంత్రాంగం జారీ చేసే సూచన లను పాటించాలని విజ్ఞప్తి చేశా

# ఏపీలో బిహార్ కంటే దారుణమైన పరిస్థితులు

## మాజీ మంత్రి విడదల రజిని

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు రక్షణ లేదని వైసీపీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. రాష్ట్రంలో బిహాంకంటే దారుణమైన పరిస్థితులున్నాయని వైసీపీ మాజీ మంత్రి విడదల రజిని ఆరోపించారు. ఇటీవల గుం టూరు నగరంలోని కృష్ణబాబు కాలనీలో టీడీ పీ నాయకులు మహిళను వివస్త్రకు గురిచేసి , దాడికి పాల్పడ్డారు. ఈ సందర్భంగా గాయపడ్డ బాధితురాలిని ఆమె పరామర్శించారు. అనం తరం విడదల రజిని మాట్లాడుతూ ముందు గానే బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేస నా పట్టించుకోలేదని విమర్శించారు. వైసీపీ మహిళా అధ్యక్షురాలు వరుదు కల్యాణి మాట్లా డుతూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు



గూండాల్లా వ్యవహరించి మహిళపై దాడులు చేశారని ఆరోపించారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహి ళల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిణి సారి ంచాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ఆన్‌లైన్‌లో ఔషద విక్రయాలపై

## AIOCD ఆగ్రహం

ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆరవ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం తిరుపతిలో నిర్వహించారు "ఎడ్యుకేషనల్ సెమినార్ అండ్ డిజిటలైజేషన్ ప్రోగ్రామ్" అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహించిన సమా వేశానికి దేశవ్యాప్తంగా ఉన్న ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ప్రతి నిధులు పాల్గొన్నారు ఈ ప్రత్యేక వేదికపై ఇటీ వల ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ కు నూత నంగా ఎన్నికైన కార్యవర్గానికి ఘనంగా సన్మా న కార్యక్రమం ఏర్పాటు చేశారు. కౌన్సిల్ లో అత్యున్నత బాధ్యతలు చేపట్టిన ఏపీ ఫార్మసీ కౌన్సిల్ అధ్యక్షులు రాంబాబు, ఉపాధ్యక్షులు దారపు ఎన్.ఆర్.పి. రెడ్డి,ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఏపీ నుంచి నామినేట్ అయిన డి.నరేంద్రతో పాటు ఏపీ ఫార్మసీ కౌన్సిల్ ఈసీ సభ్యులు సుబ్బరామ గుప్తా , కళ్యాణ్ చక్రవర్తిను సత్కరించి, జ్ఞాపికలను బహూ కరించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్య క్షుడు జె. షిండే మాట్లాడుతూ, ఆన్‌లైన్ మెడి కల్ షాపుల వల్ల దేశంలో ఉన్న లక్షలాది మంది మందుల వర్తకుల వ్యాపారాలు మను గడ కోల్పోయే ప్రమాదం ఉందని తీవ్ర ఆందో ళన వ్యక్తం చేశారు. దీనివల్ల ఎన్నో కుటు ంబాలు ఉపాధి కోల్పోతాయని, ఆన్లైన్ లో ఇచ్చే భారీ డిస్కౌంట్ల వెనుక ఎన్నో అవక తవకలు ఉన్నాయని ఆరోపించారు. కేవలం కౌంటర్ సేల్స్ ద్వారానే అధికారులు ఎప్పటి కప్పుడు మందుల నాణ్యతను తనిఖీ చేయ డానికి వీలవుతుందని, తద్వారానే ప్రజలకు సురక్షితమైన మందులు అందుతాయని ఆయ న స్పష్టం చేశారు.
ఫార్మసీ రంగాన్ని రక్షిం చుకోవడానికి, వ్యాపారుల హక్కుల కోసం అందరూ సమి ష్టిగా ముందుకు సాగాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది. ఎగ్జిక్యూటివ్ కమిటీ సమా వేశాల నిర్వహణకు సంబ ంధించిన ఏర్పాట్లు చేశారు.

# టీటీడీ విద్యాదాన ట్రస్టుకు

## రూ కోటి విరాళం



**తిరుమల :** విజయవాడకు చెందిన అన్ బ్లిక్స్ క్లౌడ్ డేటా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సీఈవో తిరుమల కుమార్ కనకమేడల సోమవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకురూ. కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగ నాయకుల మండపంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథంకు విరాళం డీడీలను అంద జేశారు.

**తిరుమలలో 18 గంటల్లో సర్వదర్శనం**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలు గుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. ఆదివారం 90,956 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోగా 33,046 మంది తలనీ లాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పి ంచుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.05 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# సాయికృష్ణ కేసులో విజయలక్ష్మిని

## ప్రశ్నించిన సిట్ అధికారులు



**విజయవాడ:** గాదె సాయికృష్ణ అదృశ్యం కేసు దర్యాప్తును సిట్ మరింత ముమ్మరం చేసింది. అందులో భాగంగా సోమవారం విజయవా డలోని సాయికృష్ణ నివాసానికి సిట్ అధికా రులు చేరుకున్నారు. అతడి తల్లి విజయలక్ష్మి స్టేట్‌మెంట్‌ను వారు రికార్డ్ చేశారు. ఈ లాకప్ డెత్ వెనుక ఉన్న కారణాలు ఏమిటనే అంశంపై ఆమెను వారు ఆరా తీశారు. హైకోర్టులో సాయికృష్ణ తల్లి పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆ వివరాలు కూడా సిట్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. అలాగే సీఐ నాగరాజు, కృష్ణ లంక పోలీసులపై విజ యలక్ష్మి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన ఆధారా లను ఆమెను అడిగిన తెలుసుకున్నారు. ఈ కేసులో కృష్ణలంక పోలీసులతోపాటు టాస్క్ ఫోర్స్ పోలీసుల ప్రమేయానికి సంబంధించిన అంశాలను విజయలక్ష్మి నుంచి సిట్ అధి కారులు సేకరించారు. ఇక ఈ కేసులో తనకు తెలిసిన అన్ని వివరాలను ఈ సందర్భంగా సిట్ అధికారులకు విజయలక్ష్మి వివరించారు.

# ఏపీలో యువతకు టూరిజం గైడ్స్‌గా

## ఉపాధి అవకాశాలు మంత్రి కందుల దుర్గేష్



**జైపూర్:** ఆంధ్రప్రదేశ్‌లోని యువతకు టూరి జం గైడ్స్‌గా ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కం దుల దుర్గేష్ వెల్లడించారు. రాజస్థాన్ రాజ ధాని జైపూర్‌లో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పర్యటన కొనసాగుతుంది. సోమ వారం టూరిజం గైడ్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ నరేంద్ర సింగ్ రాథోడ్‌తో మంత్రి దుర్గేష్ సమావేశమయ్యారు. టూరిజం గైడ్స్ ఫెడరేషన్ సహకారంతో ఏపీ యువతకు టూర్ గైడ్స్‌గా ట్రైనింగ్ ఇవ్వాలని ఈ సంద ర్భంగా రాథోడ్‌ను ఆయన కోరారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో పర్యటి ంచాలం టూ రాథోడ్‌ను కందుల దుర్గేష్ ఆహ్వా నించారు. స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించేందుకు త్వరలో టూ రిజం గైడ్స్ ఫెడరేషన్ ప్రతినిధులు ఆంధ్ర ప్రదేశ్‌కు వస్తారని తెలిపారు. మరికొన్ని రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాంతా ల్లో ఏఐ డిజిటల్ గైడ్స్‌తో పాటు ప్రొఫెషనల్ టూర్ గైడ్స్ అందుబాటులోకి వస్తారని మంత్రి దుర్గేష్ వివరించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో పర్యాటక రంగంలోని 20 కీలక విభాగాలలో 10 వేల మంది యువతకు శిక్ష ణ అందించాలని ఏపీ పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్ భావిస్తున్నారు.

## లార్డ్స్ మైదానంలో రో'హిట్' షో.




ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ సరికొత్త విధ్వంసం సృష్టించాడు. లార్డ్స్ మైదానంలో భారీ లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన రోహిత్ శర్మ, ఇంగ్లీష్ బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా విరుచుకుపడ్డాడు. ఆరంభంలో కాస్త నెమ్మదిగా క్రీజులో నిలదొక్కుకున్నప్పటికీ, ఆ తర్వాత తన సహజ సిద్ధమైన దూకుడును ప్రదర్శించాడు. కేవలం 110 బంతుల్లోనే 17 ఫోర్లు, 5 అద్భుతమైన సిక్సర్లతో 138 పరుగులు చేసి జట్టుకు వీరోచిత ఇన్నింగ్స్ అందించాడు. ఈ అద్భుతమైన సెంచరీతో రోహిత్ శర్మ ఒకే దెబ్బకు 5 చారిత్రాత్మక రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు.లార్డ్స్‌లో వన్డే సెంచరీ బాదిన తొలి భారతీయ బ్యాటర్‌గా రికార్డులార్డ్స్ మైదానంలో భారత్‌కు ఉన్న అతిపెద్ద లోటును రోహిత్ శర్మ ఈ ఇన్నింగ్స్‌తో పూరించేశాడు. లార్డ్స్ మైదానంలో ఇప్పటివరకు ఏ ఒక్క భారతీయ బ్యాటర్ కూడా వన్డేల్లో సెంచరీ సాధించలేకపోయాడు. గతంలో 2004లో సౌరవ్ గంగూలీ చేసిన 90 పరుగులే ఇక్కడ ఒక భారతీయ బ్యాటర్‌కు అత్యధిక స్కోరుగా ఉండేది. అయితే రోహిత్ శర్మ 138 పరుగులు చేసి, గత 22 ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న ఆ రికార్డును బద్దలు కొట్టడంతో పాటు, లార్డ్స్ మైదానంలో వన్డే శతకం సాధించిన తొలి భారతీయ క్రికెటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు.లార్డ్స్ పిచ్‌పై అత్యంత పెద్ద వయస్కుడైన సెంచరీ హీరోగా రోహిత్‌వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమేనని రోహిత్ శర్మ మరోసారి నిరూపించాడు. తన 39 ఏళ్ల 80 రోజుల వయసులో లార్డ్స్ మైదానంలో సెంచరీ సాధించడం ద్వారా, ఈ చారిత్రాత్మక గ్రౌండ్‌లో వన్డే శతకం బాదిన అత్యంత పెద్ద వయస్కుడైన క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఈ వయసులోనూ అంతర్జాతీయ స్థాయిలో అంతటి ఫిట్‌నెస్‌తో, షాట్ సెలెక్షన్‌తో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడటం పట్ల ప్రపంచ క్రికెట్ దిగ్గజాలు రోహిత్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.ఇంగ్లాండ్ గడ్డపై తన రికార్డును తానే బద్దలు కొట్టుకున్న కెప్టెన్ఇంగ్లాండ్‌లో ఇంగ్లాండ్‌పై ఒక భారతీయ బ్యాటర్ చేసిన అత్యధిక వ్యక్తిగత వన్డే స్కోరు రికార్డును కూడా రోహిత్ తిరగరాశాడు. విశేషమేమిటంటే, గతంలో తన పేరిట ఉన్న రికార్డునే రోహిత్ ఈరోజు దాటేశాడు. 2018లో ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా ఇంగ్లాండ్‌పై రోహిత్ శర్మ చేసిన 137 నాటౌట్ పరుగులే ఇప్పటివరకు టాప్‌లో ఉండగా, ఇప్పుడు లార్డ్స్‌లో చేసిన 138 పరుగులతో ఆ రికార్డును తిరగరాసి మళ్లీ మొదటి స్థానంలో నిలిచాడు.

సంగక్కర–దిల్షాన్ కాంబోను వెనక్కి నెట్టిన రో–కో జోడీఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల జోడీ మరో అరుదైన మైలురాయిని దాటింది. వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యధిక సెంచరీ (100ం) భాగస్వామ్యాలు నెలకొల్పిన రెండో జోడీగా రోహిత్–విరాట్ నిలిచారు. వీరిద్దరూ కలిసి వన్డేల్లో 21వ సారి 100కి పైగా పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, శ్రీలంక దిగ్గజాలు కుమార్ సంగక్కర–తిలకరత్నే దిల్షాన్ (20 సార్లు) రికార్డును దాటేశారు. ఈ జాబితాలో 26 సెంచరీ భాగస్వామ్యాలతో సచిన్ టెండూల్కర్ -- సౌరవ్ గంగూలీ జోడీ

## 10 ఓవర్లలో 97 పరుగులు.. కట్‌చేస్తే.. 9ఏళ్ల చెత్త రికార్డ్ బ్రేక్ చేసిన టీమిండియా ప్లేయర్.

క్రికెట్ ప్రపంచంలో ఎంతటి దిగ్గజ బౌలర్‌కైనా కొన్ని రోజులు చేదు జ్ఞాపకాలను మిగులుస్తాయి. ప్రత్యర్థి బ్యాటర్లు పూనకం వచ్చినట్లు విరుచుకుపడుతుంటే బంతులు ఎక్కడ వేయాలో తెలియక తలపట్టుకోవడం బౌలర్ల వంతవుతుంది. తాజాగా లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డేలో యువ బౌలర్ గుర్నూర్ బ్రార్ సరిగ్గా ఇలాంటి భయంకరమైన పరిస్థితినే ఎదుర్కొని, ఒక అపకీర్తి రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.యువ బౌలర్ గుర్నూర్ బ్రార్‌కు లార్డ్స్‌లో చేదు అనుభవం: ఇంగ్లాండ్‌తో జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో ఇంగ్లిష్ బ్యాటర్లు సృష్టించిన పరుగుల విధ్వంసానికి యువ పేసర్ గుర్నూర్ బ్రార్ బలయ్యాడు. తన వన్డే కెరీర్‌లో కేవలం ఆరో మ్యాచ్ మాత్రమే ఆడుతున్న ఈ యువ ఆటగాడికి లార్డ్స్ పిచ్ ఒక పీడకలలా మిగిలిపోయింది. ఇంగ్లాండ్ బ్యాటర్లు ఇతని బౌలింగ్‌ను ముక్కలు చేస్తూ 10 ఓవర్లలో ఏకంగా 97 పరుగులు పిండుకున్నారు. ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయిన బ్రార్.. వన్డే హిస్టరీలోనే ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు ఇచ్చుకున్న మూడో భారత బౌలర్‌గా ఈ అపకీర్తి జాబితాలోకి ఎక్కాడు. ఈ నేపథ్యంలో, వన్డే క్రికెట్ చరిత్రలో ఒకే ఇన్నింగ్స్‌లో ప్రత్యర్థులకు భారీగా పరుగులు సమర్పించుకుని ఘోరమైన రికార్డును మూటగట్టుకున్న టాప్–5 భారత బౌలర్లు ఎవరో ఇప్పుడు చూద్దాం.




యువ బౌలర్ గుర్నూర్ బ్రార్‌కు లార్డ్స్‌లో చేదు అనుభవం: ఇంగ్లాండ్‌తో జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో ఇంగ్లిష్ బ్యాటర్లు సృష్టించిన పరుగుల విధ్వంసానికి యువ పేసర్ గుర్నూర్ బ్రార్ బలయ్యాడు. తన వన్డే కెరీర్‌లో కేవలం ఆరో మ్యాచ్ మాత్రమే ఆడుతున్న ఈ యువ ఆటగాడికి లార్డ్స్ పిచ్ ఒక పీడకలలా మిగిలిపోయింది. ఇంగ్లాండ్ బ్యాటర్లు ఇతని బౌలింగ్‌ను ముక్కలు చేస్తూ 10 ఓవర్లలో ఏకంగా 97 పరుగులు పిండుకున్నారు. ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయిన బ్రార్.. వన్డే హిస్టరీలోనే ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు ఇచ్చుకున్న మూడో భారత బౌలర్‌గా ఈ అపకీర్తి జాబితాలోకి ఎక్కాడు. ఈ నేపథ్యంలో, వన్డే క్రికెట్ చరిత్రలో ఒకే ఇన్నింగ్స్‌లో ప్రత్యర్థులకు భారీగా పరుగులు సమర్పించుకుని ఘోరమైన రికార్డును మూటగట్టుకున్న టాప్–5 భారత బౌలర్లు ఎవరో ఇప్పుడు చూద్దాం.

1. భువనేశ్వర్ కుమార్ -- 106 పరుగులు (ఎదురుగా దక్షిణాఫ్రికా, 2015): భారత వన్డే చరిత్రలోనే అత్యంత ఖరీదైన స్పెల్ వేసిన బౌలర్‌గా స్వింగ్ మాస్టర్ భువనేశ్వర్ కుమార్ అగ్రస్థానంలో ఉన్నాడు. ముంబైలోని వాంఖడే స్టేడియంలో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్ నిర్ణయాత్మక ఐదో వన్డేలో ప్రొటీస్ బ్యాటర్లు ఏకంగా 438 పరుగుల కొండంత స్కోరు సాధించారు. ఆ మ్యాచ్‌లో భువనేశ్వర్ వేసిన 10 ఓవర్లలో ఏకంగా 106 పరుగులు లీక్ అయ్యాయి. అతనికి కేవలం ఒకే ఒక్క వికెట్ దక్కింది. ఈ ఘోర పరాజయంతో భారత్ సిరీస్‌ను కూడా కోల్పోయింది.

1. భువనేశ్వర్ కుమార్ -- 106 పరుగులు (ఎదురుగా దక్షిణాఫ్రికా, 2015): భారత వన్డే చరిత్రలోనే అత్యంత ఖరీదైన స్పెల్ వేసిన బౌలర్‌గా స్వింగ్ మాస్టర్ భువనేశ్వర్ కుమార్ అగ్రస్థానంలో ఉన్నాడు. ముంబైలోని వాంఖడే స్టేడియంలో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్ నిర్ణయాత్మక ఐదో వన్డేలో ప్రొటీస్ బ్యాటర్లు ఏకంగా 438 పరుగుల కొండంత స్కోరు సాధించారు. ఆ మ్యాచ్‌లో భువనేశ్వర్ వేసిన 10 ఓవర్లలో ఏకంగా 106 పరుగులు లీక్ అయ్యాయి. అతనికి కేవలం ఒకే ఒక్క వికెట్ దక్కింది. ఈ ఘోర పరాజయంతో భారత్ సిరీస్‌ను కూడా కోల్పోయింది.

## చితక్కొట్టేశారయ్యో.. ఇంగ్లాండోళ్ల దెబ్బకు బద్దలైన 51 ఏళ్ల రికార్డ్

క్రికెట్ మక్కాగా పిలవబడే లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ సరికొత్త చరిత్ర లిఖించింది. టీమిండియాతో జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో ఇంగ్లిష్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. బెన్ డకెట్ వీరోచిత సెంచరీతో పాటు జో రూట్, జోస్ బట్లర్ విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత బౌలింగ్ విభాగాన్ని ముక్కలు చేస్తూ లార్డ్స్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రికార్డు స్కోరును నమోదు చేశారు.లార్డ్స్ వేదికగా ఆల్‌టైమ్ రికార్డు.. 51 ఏళ్ల చరిత్ర బద్దలు!సాధారణంగా లార్డ్స్ పిచ్ బ్యాటర్లకు సింహస్వప్నంలా మారుతుంటుంది. ఇక్కడ పరుగులు సాధించడం దిగ్గజ ఆటగాళ్లకు సైతం అంత సులువు కాదు. కానీ, జూలై 19న జరిగిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు సరికొత్త రికార్డును నెలకొల్పింది. భారత బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడుతూ నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 387 పరుగుల భారీ స్కోరు సాధించింది. వన్డే క్రికెట్ చరిత్రలో ఈ మైదానంలో నమోదైన అత్యధిక స్కోరు ఇదే కావడం విశేషం.ఇంతకుముందు 1975 జూన్‌లో ఇదే భారత్‌పై ఇంగ్లాండ్ చేసిన 334/4 స్కోరే ఇప్పటివరకు అత్యుత్తమంగా ఉండేది. దాదాపు 51 ఏళ్ల తర్వాత ఆ రికార్డును



ఇంగ్లాండ్ బ్యాటర్లు బద్దలు కొట్టారు.

లార్డ్స్ మైదానంలో అత్యధిక వన్డే స్కోర్లు ఇవే:

ఇంగ్లాండ్ -- 387/3 vs భారత్ (2026)

ఇంగ్లాండ్ -- 334/4 vs భారత్ (1975)

సౌతాఫ్రికా -- 330/8 vs ఇంగ్లాండ్ (2025)

ఇంగ్లాండ్ -- 328/6 vs ఐర్లాండ్ (2017)

భారత్ -- 326/8 vs ఇంగ్లాండ్ (2002)

టీమిండియా బౌలర్ల దారుణ వైఫల్యం.. గుర్నూర్ బ్రార్‌కు చేదు జ్ఞాపకం..

ఇంగ్లాండ్ బ్యాటర్ల ధాటికి భారత బౌలర్లు చేతులెత్తేశారు. ముఖ్యంగా యువ బౌలర్ గుర్నూర్ బ్రార్ తన 10 ఓవర్లలో ఏకంగా 97 పరుగులు సమర్పించుకుని వికెట్లేమీ తీయలేకపోయాడు. లార్డ్స్ మైదానంలో అత్యధిక పరుగులు ఇచ్చుకున్న బౌలర్‌గా బ్రార్ నిలిచాడు. మరో బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ సైతం 72 పరుగులు ఇచ్చి వికెట్ సాధించలేకపోయాడు. ప్రసిద్ధ్ కృష్ణ కొంతవరకు రాణించి 6.90 ఎకానమీతో 2 వికెట్లు పడగొట్టినప్పటికీ, ఇంగ్లాండ్ పరుగుల వరదను మాత్రం అడ్డుకోలేకపోయాడు.వివ్ రిచర్డ్స్ రికార్డును దాటేసిన బెన్ డకెట్..!

ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన బెన్ డకెట్ 141 పరుగులతో చారిత్రాత్మక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ అద్భుత ప్రదర్శనతో లార్డ్స్ మైదానంలో అత్యధిక వ్యక్తిగత వన్డే స్కోరు సాధించిన బ్యాటర్‌గా వివియన్ రిచర్డ్స్ (138 పరుగులు, 1979) పేరిట ఉన్న 47 ఏళ్ల రికార్డును డకెట్ బద్దలు కొట్టాడు. అంతేకాకుండా, వన్డేల్లో భారత్‌పై ఒక ఇంగ్లాండ్ బ్యాటర్ చేసిన రెండో అత్యధిక స్కోరు ఇదే. 2011లో ఆండ్రూ స్ట్రాస్ చేసిన 158 పరుగుల రికార్డు మాత్రమే దీనికంటే ముందుంది.రూట్, బట్లర్ ఖాతాలో అరుదైన మైలురాళ్లు..ఇన్నింగ్స్‌లో మొదటి రెండు వికెట్లకు 100కు పైగా పరుగుల భాగస్వామ్యం కావడం ఇదే తొలిసారి కావడం విశేషం.

## ఆషాడంలో బంగారం ధర పెరుగుతుందా? తగ్గుతుందా..?

ఆషాడ మాసం ప్రారంభం కానుంది. ప్రస్తుతం బంగారం, వెండి ధరలు ఊగిసలాడుతున్నాయి. గతంలో పరుగులు పెట్టిన బంగారం, వెండి ధరలు క్రమంగా దిగి వస్తున్నాయి. అయితే గత నాలుగైదు రోజుల నుంచి బంగారం, వెండి ధరలు పెద్దగా దిగడం లేదు.. పెద్దగా తగ్గడం లేదు. స్వల్ప మార్పులతో కొనసగుతున్నాయి. తాజాగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది. అయితే నిన్న ఒక్క రోజు బంగారం ధర రూ.500 వరకు తగ్గుముఖం పట్టింది. అదే వెండి ధర రూ.500 వరకు తగ్గింది. తాజాగా జూలై 12 దేశంలోని ప్రధాన నగరాల్లో ధరల వివరాలు తెలుసుకుందాం.



.హైదరరాబాద్ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.విజయవాడ –24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.ఢిల్లీ–24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,480 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,450 వద్ద కొనసాగుతోంది.ముంబై –24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.చెన్నై – 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,45,090 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,000 వద్ద కొనసాగుతోంది.బెంగళూరు –24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.కోల్‌కతా –24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.కేరళ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.ఇక వెండి విషయానికొస్తే.. హైదరాబాద్, చెన్నై, చెన్నైలలో కిలో వెండి ధర రూ.2,40,000 వద్ద కొనసాగుతుండగా, ఢిల్లీ, ముంబై, బెంగళూరు సహా ఇతర నగరాల్లో రూ.2,35,000 వద్ద ట్రేడవుతోంది. వెండి ధర నిన్న ఒక్క రోజే 5000 రూపాయల వరకు దిగి వచ్చింది.సాధారణంగా లోకల్ సెంటిమెంట్ ఆధారంగా చూసినట్లయితే బంగారం ధరలు ఆషాడంలో తగ్గుతాయని చాలామంది భావిస్తూ ఉంటారు. దీనికి ఒక ప్రధానమైన కారణం ఉంది ఎందుకంటే ఆషాడమాసంలో పెళ్లిళ్లు శుభకార్యాలు జరగవు. ముఖ్యంగా ఆషాడ మాసంలో బంగారు ఆభరణాల షాపింగ్ కూడా చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపించరు. దీన్ని దృష్టిలో ఉంచుకొని బంగారు దుకాణాల

## పీఎఫ్ వడ్డీ అకౌంట్లోకి వచ్చేసింది.




ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు కేంద్రం గుడ్ న్యూస్ తెలిపింది. పీఎప్ వడ్డీ జమ చేయడం ప్రారంభించింది. ఇప్పటికే చాలామంది ఖాతాల్లోకి వడ్డీ నగదు వచ్చేసింది. జూలై 15 లోపు అందరి ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఈపీఎఫ్ఓ వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీ ప్రకటించింది. ఇప్పుడు దాని ప్రకారం జమ చేస్తోంది. సుమారు రూ.1.44 లక్షల కోట్లకు పైగా వార్షిక వడ్డీని ఆటోమేటిక్‌గా ప్రాసెస్ చేసి, ఆ తర్వాత ఫీల్డ్ అథారిటీలచే ధృవీకరించి సభ్యుల ఖాతాలకు పీఎఫ్ సంస్థ జమ చేస్తోంది. అయితే మీకు వడ్డీ పడిందా.. లేదా అనేది ఎలా చెక్ చేసుకోవాలో చూద్దాం.యూఏఎన్ పోర్టల్ ద్వారా ఎలా చెక్ చేసుకోవాలి..నెంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా ఉపయోగించి సైన్ ఇన్ ేయండి–మీ ఆధార్ లింక్డ్ ఫోన్ నంబర్‌కు వచ్చిన ఓటీపీని నమోదు చేయండి.

–సంబంధిత కంపెనీ ×ఐని ఎంచుకోండి.

–"పాస్‌బుక్‌ను వీక్షించండి" పై క్లిక్ చేయండి

పడిందనేది చెక్ చేసుకోవచ్చుఉమాంగ్ యాప్ ద్వారా చెక్ చేసుకోవడం ఎలా..–గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుండి ఉమాంగ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి–ఆ తర్వాత యాప్‌ను తెరిచి సెర్చ్‌లో ఙూఖీా అని సెర్చ్ చేయండి

–ఈపీఎఫ్‌వో సేవలను ఎంచుకోండి

–అనంతరం పాస్‌బుక్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి

– నెంబర్ ఎంటర్ చేసి మొబైల్‌కు పంపిన ఓటీపీని నమోదు చేసింది–అనంతరం యజమాని ఖాతాను ఎంచుకోండి–అక్కడ పీఎఫ్ బ్యాలెన్స్‌లో వడ్డీని చెక్ చేసుకోవచ్చుమిస్డ్ కాల్ నంబర్ ద్వారా తెలుసుకోవడం ఎలా..

–మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి 9966044425 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వండి–రెండు రింగుల తర్వాత కాల్ ఆటోమేటిక్‌గా డిస్‌కనెక్ట్ అవుతుంది

## భారీగా పెరుగుతున్న కోడి గుడ్డు ధర

మీరు రోజూ గుడ్లు తినే వారైతే ఈ వార్త మీకు ముఖ్యమైనది. దేశవ్యాప్తంగా గుడ్ల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. చాలా చోట్ల ఒక గుడ్డు ఇప్పుడు 8.5 నుండి 9 రూపాయలకు అమ్ముడవుతోంది. దీనికి ప్రధాన కారణం కోళ్ల మేత ధరలు పెరగడమేనని పౌల్ట్రీ పరిశ్రమ చెబుతోంది. అయితే జూలై నెలాఖరు నాటికి ధరలు తగ్గుముఖం పట్టవచ్చని ఈ పరిశ్రమ ఆశిస్తోంది.!కోళ్ల మేతలో ఉపయోగించే మొక్కజొన్న, సోయాబీన్ మీల్, ఇతర ముఖ్యమైన మేత పదార్థాలు విదేశాల నుండి దిగుమతుల కారణంగా మరింత ఖరీదైనవిగా మారాయని పౌల్ట్రీ కంపెనీలు చెబుతున్నాయి. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంఘర్షణ దిగుమతులు, సరఫరాలను ప్రభావితం చేయడం దీనికి పాక్షికంగా కారణం.జాతీయ గుడ్డు సమన్వయ కమిటీ (ఎన్ఈసీసీ) గణాంకాల ప్రకారం, హైదరాబాద్‌లో గుడ్ల ఎక్స్–ఫార్మ్ ధర ఒక నెలలో 15%, గత ఏడాదితో పోలిస్తే దాదాపు 40% పెరిగింది. వెంకటేశ్వర హేచరీస్ అనే పౌల్ట్రీ కంపెనీ ప్రకారం, మార్చి నుండి కోళ్ల దాణాలో ఉపయోగించే దాదాపు ప్రతి వస్తువు ధర పెరిగింది. కోళ్ల దాణాలో సుమారు 55% వాటా ఉన్న మొక్కజొన్న ధర, మార్చి నుండి ఇక్కడ 35% పైగా పెరిగింది. దాణాలో సుమారు 22% వాటా ఉన్న సోయాబీన్ మీల్ ధర 64% పైగా పెరిగింది. అంతేకాకుండా దాణాలో ఉపయోగించే ఆవశ్యక అమైనో ఆమ్లాల ధర మార్చి నుండి 3.5 రెట్లు పెరిగింది.ధరలు పెరగడానికి కారణం ఏమిటి? మొక్కజొన్నకు డిమాండ్ ఇకపై కేవలం పౌల్ట్రీ పరిశ్రమకే పరిమితం కాలేదు. ఇథనాల్ కంపెనీలు కూడా మొక్కజొన్నను పెద్ద



పరిమాణంలో కొనుగోలు చేస్తుండటంతో, దాని ధరలు పెరుగుతున్నాయి. మరోవైపు, ఈ ఏడాది అస్తవ్యస్తంగా ఉన్న రుతుపవనాలు రైతులు, పరిశ్రమ వర్గాల్లో ఆందోళనలను పెంచాయి. సకాలంలో, ఏకరీతిగా వర్షాలు కురవకపోవడం ఖరీఫ్, రబీ పంటల ఉత్పత్తిపై ప్రభావం చూపుతుందని అంచనా. సోయాబీన్ ధరలు పెరగడానికి మరో కారణం గతేడాది ఉత్పత్తి తక్కువగా ఉండటం. పరిశ్రమ వర్గాల అంచనాల ప్రకారం, గతేడాది భారతదేశంలో సోయాబీన్ ఉత్పత్తి సుమారు 20% తక్కువగా ఉంది. ఈ ఏడాది రుతుపవనాలు బలహీనంగానే కొనసాగితే, ఉత్పత్తి మరింత క్షీణించి, ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.తీవ్రమైన వేడి కారణంగా చికెన్ కూడా ఖరీదైపోయింది:

ఈ ఏడాది జూన్ వరకు కొనసాగిన తీవ్రమైన వేడి గుడ్లనే కాకుండా కోడి మాంసాన్ని కూడా ప్రభావితం చేసింది. ఈ తీవ్రమైన వేడి బ్రాయిలర్ కోళ్ల ఉత్పత్తిని తగ్గించడంతో మార్కెట్లో ధరలు పెరిగాయి. పరిశ్రమ గణాంకాల ప్రకారం, అనేక నగరాల్లో చిల్లర కోడి మాంసం ధరలు కిలోకు 260 నుంచి 300కు చేరుకున్నాయి. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో కిలో చికెన్ ధర రూ.300పైగానే అమ్ముడవుతోంది.ఎప్పుడు ఉపశమనం లభిస్తుంది?జులై నెలాఖరు నుండి గుడ్ల ధరలు స్వల్పంగా తగ్గుతాయని పౌల్ట్రీ పరిశ్రమ అంచనా వేస్తోంది. దీనికి కారణం ఉత్తర భారతదేశంలో అధిక సంఖ్యలో ప్రజలు శ్రావణ మాసంలో మతపరమైన కారణాల వల్ల గుడ్లు, మాంసం వినియోగాన్ని తగ్గించుకోవడమే. డిమాండ్ తగ్గడంతో ధరలు తగ్గే అవకాశం ఉంది. అయితే, రుతుపవనాలు సాధారణంగా

# ఫ్యామిలీ హీరోలు శ్రీకాంత్ జగపతిబాబు

## సినిమాల ఫ్లాప్‌కు కారణమిదేనా






దశాబ్దాలుగా క్లాసికల్ సినిమాలతో అద్భుతమైన నటనతో తెలుగు ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు అలనాటి హీరోలు శ్రీకాంత్, జగపతిబాబు. ఈ ఇద్దరు యాక్టర్లకు ఫ్యామిలీ ఆడియెన్స్‌లో మంచి క్రేజ్ ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ ఇద్దరు సీనియర్ యాక్టర్లు తమ తమ సినిమాలతో ప్రేక్షకులను ఇంప్రెస్ చేసేందుకు వచ్చారు. అయితే యాక్టింగ్ పరంగా మంచి మార్కులే పడ్డా ఈ సినిమాలు మాత్రం ఫ్లాప్ టాక్ మూటగట్టు కున్నాయి. జగపతి బాబు నటించిన 'వదలా' సినిమాతోపాటు శ్రీకాంత్ నటించిన 'మిస్టర్ మిడిల్ క్లాస్' బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. సామాన్యుడి దురాశ, ఆ క్రమంలో సాగే ఫాంటసీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కింది మిస్టర్ మిడిల్ క్లాస్. మధ్య వయస్కుడికి (మిడిల్ ఏజ్ మ్యాన్), యువతి చుట్టూ తిరిగే కథాంశంతో వచ్చింది 'వదలా'. సినిమా ప్లాట్స్‌ను గమని స్తే.. రెండు సినిమాలు కూడా ఆసక్తికర కాన్సెప్ట్, ఎంగేజింగ్ స్టోరీ టెల్లింగ్‌కు ఎక్కువ అవకాశం ఉన్నవే. వాటి ప్రోమోలు కూడా ప్రేక్షకుల అటెన్షన్‌ను తమ వైపుకు తిప్పుకు నేలా ఉన్నాయి. అయితే ఒక్క సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం ఏం చూపలేదు. కారణం ఈ రెండింటిలో బలమైన ఎగ్జిక్యూషన్ ఉండటమే. జగపతి బాబు, శ్రీకాంత్ లాంటి యాక్టర్లు ఈ ఎగ్జిక్యూషన్‌లో ఉండటం వల్ల ప్రేక్షకులను మరింత నిరాశలోకి నెట్టేస్తుంది. సీనియర్ యాక్టర్లు కథలను ఎంచుకునే విషయంలో మరింత జాగ్రత్త వహించాలని, తాము చేసే ప్రాజెక్టులలో కొత్తదనం ఉండేలా చూసుకోవాలని చాలామంది అభిప్రాయపడుతున్నారు. సినిమాలను డబ్బు కోసం కాకుండా ప్రేక్షకులు వారిని ఎలాంటి పాత్రల్లో చూడాలనుకుంటున్నారో.. వారి వయస్సు, ఇమేజ్‌కు తగ్గట్టుగా డిజైన్ చేసిన రోల్స్‌లో నటించడం మంచిదని మరికొందరు సూచిస్తున్నారు.

మొత్తానికి ఏదేమైనా శ్రీకాంత్, జగపతి బాబు ఇప్పటికైనా స్క్రిప్టుల ఎంపిక విషయంలో జాగ్రత్తలు తీసుకుని ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా సినిమాలు చేస్తే బాక్సాఫీస్‌ను షేక్ చేయడం పెద్ద విషయమేమి కాదనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ఇద్దరు రాబోయే సినిమాలకు చూడాలి మరి.

# అర్థం చేసుకోకుండా కామెంట్స్ చేస్తారు

## నెట్టింట నెగెటివిటీపై రకుల్ ప్రీత్ సింగ్



తెలుగు, తమిళం, హిందీ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ రకుల్ ప్రీత్ సింగ్. పక్కా ప్రొఫెషనల్‌గా ఉండే ఈ భామ అప్పుడప్పుడు నెటిజన్లు, అభిమానులతో తన అభిప్రాయాలను షేర్ చేసుకుంటుంది. తాజాగా సోషల్ మీడియాలో పెరుగుతున్న నెగెటివిటీ గురించి మాట్లాడింది. సోషల్ మీడియా అనేది కొందరు జనాలు ముక్కుమొఖం తెలియని అకౌంట్లతో తరచూ కఠిన వ్యాఖ్యలు చేస్తూ నెగెటివిటీని ప్రచారం చేసే హబ్ లాంటిది. చాలా మంది వ్యక్తులు అజ్ఞాత ప్రొఫైల్స్‌తో స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తుంటారు. వారు చేస్తున్నకామెంట్ల ప్రభావం ఎలా ఉంటుందో కనీసం అర్థం చేసుకోరని చెప్పింది. అందరినీ మెప్పించడం అసాధ్యమన్న రకుల్ ప్రీత్ సింగ్ సెలబ్రిటీలు ఆన్‌లైన్‌లో వచ్చే అనవసరమైన ట్రోల్స్, విమర్శల వల్ల తమ ఫోకస్ మార్చుకోకూడదు. నెగెటివిటీని ఎదుర్కొనేందుకు వాటిని పట్టించుకోకుండా వ్యక్తిగత, వృత్తి పరమైన లక్ష్యాల పైన దృష్టి పెట్టడమే ఉత్తమ మార్గమనని చెప్పుకొచ్చింది. ఇండియన్ 2 సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన రకుల్ ప్రీత్ సింగ్.. స్ట్రెయిట్ తెలుగు సినిమా చేయక చాలా కాలమే అవుతుంది. ప్రస్తుతం రణ్ బీర్ కపూర్ నటిస్తోన్న రామాయణలో కీలక పాత్రలో నటిస్తోంది. రకుల్ నటించిన ఘఉ ప్రస్తుతం ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో ట్రెం డింగ్ అవుతోంది.

ఈ భామ నెక్స్ ఇండియన్ 3 చేయాల్సి ఉంది. మరి తెలుగు సినిమాలో ఎప్పుడు కనిపిస్తుందో చూడాలి.

# 10 రోజుల్లో అక్కినేని అఖిల్

## 'లెనిన్' రికార్డు వసూళ్లు





టాలీవుడ్ యాక్టర్ అక్కినేని అఖిల్ లైటిల్ రోల్‌లో నటించిన చిత్రం 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహించిన ఈ మూవీలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది. జులై 10న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తూ అఖిల్ కెరీర్‌లో బిగ్గెస్ట హిట్‌గా నిలిచింది. లెనిన్ 10 రోజుల సక్సెస్ ఫుల్ థియాట్రికల్ రన్‌లో వరల్డ్ వైడ్‌గా రూ. 88 కోట్లు సాధించింది. ఈ విషయాన్ని మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు.

ఈ అరుదైన సందర్భాన్ని పురస్కరించుకుని ఇవాళ సాయంత్రం లెనిన్ టీం హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ ఏర్పాటు చేయనుంది. ఈవెంట్‌కు అక్కినేని నాగచైతన్య చీఫ్ గెస్ట్‌గా రాబోతున్నాడు. ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత ఈ మూవీని అన్నపూర్ణ స్టూడియోస్ తోపాటు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మించారు. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రంలో శివాజీ, సునీల్ కీ రోల్స్‌లో నటించారు. ఈశ్వరీరావ్, బ్రహ్మజీ, ప్రమోద్ పంజు కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్ అందించాడు. లెనిన్ థియాట్రికల్ రన్ తర్వాత జీ5 ఓటీటీ ప్లాట్‌ఫాంలో ప్రీమి యర్ కానుంది. అంతేకాదు జీ తెలుగు, జీ సినిమాలులో టెలివిజన్ ప్రీమియర్ కానుంది.

# అల్లు అర్జున్ 'రాకా' టీంలోకి మరో

## భామ ఇంతకీ పాత్ర ఏంటో మరి






టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో 'రాకా' సినిమా వస్తుందని తెలిసిందే. సైన్స్ ఫిక్షన్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో వస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే మలయాళ నటి ఫెమినా జార్జ్, పంజాబీ నటి నైలా గ్రేవల్ భాగమైనట్టు క్రేజీ అప్‌డేట్స్ వచ్చాయని తెలిసిందే. తాజాగా మరో ఆసక్తికర నెట్టింట వైరల్ అవుతోంది. తెలుగు నటి సిరి హన్మంతు 'రాకా' చిత్రంలో జాయిన్ అయింది. రీసెంట్‌గా జరిగిన ఓ ఈవెంట్‌లో నిర్మాత ఎస్‌కేఎన్ ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. సిరి హన్మంతు చివరగా సీతాపయనంలో మెరవగా.. త్వరలో విడుదల కానున్న ' చెన్నై లవ్ స్టోరీ' లో కూడా సందడి చేయనుంది.

ఈ నేపథ్యంలో ఇంతకీ సిరి హన్మంతు రాకా మూవీలో ఎలాంటి పాత్రలో కనిపిం చబోతున్నది ఆసక్తికరంగా మారింది.

ప్రస్తుతం ముంబైలో షూటింగ్ కొనసాగు తోంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ తెరకెక్కిస్తోంది. ఈ మూవీని 2027 చివరలో విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సాయి అభ్యాంకర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.

# రుద్రవీణ తర్వాత మళ్లీ మెగా మ్యాజిక్

## రెండు జాతీయ అవార్డులు రావడంతో భావోద్వేగానికి గురైన నిహారిక



మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా రూపొందించిన 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రం జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపును సొంతం చేసుకుంది. గ్రామీణ నేపథ్యంతో, కొత్త నటీనటులతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రతిష్టాత్మక 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో రెండు అవార్డులు గెలుచుకుని తెలుగు సినీ పరిశ్రమకు మరోసారి గర్వకారణంగా నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లో చిత్రబృందం ప్రత్యేక సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా మాట్లాడిన నిర్మాత నిహారిక కొణిదెల తన ఆనందాన్ని భావోద్వేగంతో పంచుకున్నారు. తమ కుటుంబానికి జాతీయ అవార్డులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ.. సరిగ్గా 36 ఏళ్ల క్రితం మా నాన్న నాగబాబు నిర్మాతగా రూపొందించిన తొలి చిత్రం 'రుద్రవీణ' మూడు జాతీయ అవార్డులు అందుకుంది.

ఇప్పుడు నేను నిర్మాతగా పూర్తి బాధ్యతతో నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' కూడా రెండు జాతీయ అవార్డులు గెలుచుకోవడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది. మా కుటుంబ చరిత్ర మరోసారి పునరావృతమైనట్టుగా అనిపిస్తోంది" అని తెలిపారు. నేషనల్ అవార్డు సాధించాలనే లక్ష్యంతో ఈ సినిమాను ప్రారంభించలేదని, అయితే దర్శకుడు యదు వంశీ చెప్పిన కథ విన్న తర్వాత ఈ చిత్రాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే బలమైన కోరిక తనలో కలిగిందని నిహారిక వెల్లడించారు. ఇప్పుడు ఆ కల నిజం కావడం ఎంతో సంతృప్తినిస్తోందని చెప్పారు. ఈ అరుదైన విజయంపై మెగాస్టార్ చిరంజీవి కూడా ఎంతో సంతోషం వ్యక్తం చేశారని, ఆయన నుంచి వచ్చిన ప్రశంసలు తనకు మరింత ప్రేరణనిచ్చాయని నిహారిక తెలిపారు.

దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ.. ఈ కథపై మొదటి నుంచే పూర్తి నమ్మకం ఉందని, ఈ సినిమాతో జాతీయ అవార్డు వస్తుందని ముందుగానే విశ్వసించానని చెప్పారు. ఇప్పుడు ఆ నమ్మకం నిజం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని నిహారిక కొణి దెల, పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించారు. సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ప్రసాద్ బెహరా, రాధ్యా, తేజస్వీరావు తదితర యువ నటీనటులు కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ విజయంతో పాటు ఇప్పుడు జాతీయ అవార్డుల రూపంలో మరో అరుదైన ఘనతను కూడా సొంతం చేసుకుంది.

# నన్నంతా ఫ్యామిలీ హీరో అంటున్నారు



సినిమాకు అద్భుతమైన స్పందన వచ్చింది. థియేటర్లలో ప్రేక్షకులు ఓ రేంజ్‌లో సినిమాను ఎంజాయ్ చేస్తున్నారు. అమెరికా నుంచి కూడా అభినందనలు వస్తున్నాయి. ప్రతిచోటా షోలు పెరుగుతున్నాయి. మౌత్ టాక్ స్ప్రెడ్ అయి, విజయం వైపు సినిమా దూసుకు పోతున్నది. నన్నంతా ఫ్యామిలీ హీరో అంటున్నారు. ఇంతటి విజయాన్నిచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు' అని హీరో తిరువీర్ అన్నారు. ఆయన, ఐశ్వర్య రాజేశ్ జంటగా నటించిన రూరల్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ..!సుకుమారి'. భరత్‌దర్శన్ దర్శకత్వంలో మహేశ్వంరెడ్డి మూలి నిర్మించిన ఈ చిత్రం ఇటీవల విడుదలై థియేటర్లలో ప్రదర్శితమవుతున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన థ్యాంక్స్ మీట్‌లో హీరో తిరువీర్ మాట్లాడారు. మౌత్ టాక్ బావుందని, కొంత సమయం ఇస్తే ఈ సినిమా ఇంకా పుంజుకుంటుందని, రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వుకునేలా సినిమా ఉందని అంతా ప్రశంసిస్తున్నారని దర్శకుడు భరత్ దర్శన్ ఆనందం వెలిబుచ్చారు. ఇంకా నిర్మాత మహేశ్వర్‌రెడ్డి, క్రాంతి, డీవోపీ కుషేందర్, నటుడు అంజిమామ కూడా మాట్లాడారు.

# వందకోట్లు ఇచ్చినా అందులో చేరను



సోషల్ మీడియాకు దూరంగా ఉండటం వల్ల ప్రాణం హాయిగా ఉంది' అంటున్నారు కేరళ సోయగం ఐశ్వర్య లక్ష్మి. తాజా ఇంటర్వ్యూలో తాను చేస్తున్న సినిమాల గురించి, సోషల్ మీడియా గురించి ఆసక్తికరంగా మాట్లాడారామె. 'ఒకప్పుడు సోషల్‌మీడియాలో చురుగ్గా ఉండేదాన్ని. కానీ నా ఫొటోలు మార్ఫింగ్ చేసి, అసభ్యకరమైన కామెంట్లు పెట్టి కొందరు నన్ను బాధపెట్టారు. వాళ్ల వల్ల అంతా నన్ను ద్వేషిస్తున్నట్టు అనిపించేది. ఇప్పుడు సోషల్‌మీడియాకు దూరంగా, ప్రేక్షకులకు దగ్గరగా ఉంటున్నా. వందకోట్లు ఇచ్చినా మళ్లీ సోషల్ మీడియా జోలికి మాత్రం పోను' అంటూ తెగేసి చెప్పింది ఐశ్వర్య లక్ష్మి. తన తాజా సినిమా 'గట్టాకుస్తీ 2' గురించి మాట్లాడుతూ "గట్టాకుస్తీ 2' మంచి విజయం సాధించిందని అంతా అంటుంటే ఆనందంగా ఉంది. స్త్రీ,పురుష సమానత్వాన్ని ప్రతిబింబించే సినిమా అది. అందుకే అది నా మనసుకు దగ్గరైన సినిమా.' అంటూ ఐశ్వర్యలక్ష్మి ఆనందం వెలిబుచ్చింది. ప్రస్తుతం ఓ ఫీమేల్ సెంట్రిక్ మూవీలో పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నది ఐశ్వర్య లక్ష్మి. 'తీవియన్ పొట్రు', 'లవ్' అనే వెబ్ సిరీస్‌లు కూడా ఈ అమ్మడి చేతిలో ఉన్నాయి. త్వరలో తెలుగు ప్రేక్షకులను కూడా ఈ అందాలభామ పలకరించనున్నదని టాక్.

# రామాయణ' ఓ మహా ప్రయాణానికి శ్రీకారం



ఇది కేవలం సినిమా మాత్రమే కాదు. మనదేశం కల. ఆ కలను నిజం చేసేందుకు మేమంతా చేసిన ప్రయత్నమే 'రామాయణ' ' అన్నారు నటుడు, నిర్మాత యశ్. ఆయన రావణుడిగా నటిస్తూ నమిత్ మల్హోత్రాతో కలిసి స్వయంగా నిర్మించిన పానిండియా పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ'. రణబీ ర్‌కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా నటి స్తున్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండగా, 'రామా యణ : పార్ట్ 1' దీపావళి కానుకగా నవంబ ర్‌లో విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ నెల 24న ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేయనున్నారుఇందులో భాగంగా దేశ రాజధాని దిల్లీలో ప్రథమ్ సంకల్ప్ పేరిట ఏర్పాటు చేసిన వేడు కలో నటుడు, నిర్మాత యశ్ మాట్లాడారు. 'మన సీతారాముల కథను ప్రపంచ వేదికపై నిలబెట్టాలనే సంకల్పంతో చేసిన ప్రయ త్నమిది. దేశ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ఓ మహా ప్రయాణానికి శ్రీకారం ఈ 'రామాయణ" అని దర్శకుడు నితేశ్ తివారి పేర్కొన్నారు. ఈ సినిమాలో భాగం కావడం పట్ల రణ్‌బీం్‌కపూర్, సాయి పల్లవి, రకుల్‌ప్రీత్‌సింగ్, వివేక్ ఒబెరాయ్, సన్నీ దేఒల్, శోభన, అరుణ్‌గోవిల్ సంతోషం వెలిబుచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 24న విడుదల కానున్న ట్రైలర్‌ని ఎంపిక చేసిన అతిథులకు ప్రత్యేకంగా ప్రదర్శించారు.